VISALAANDHRA, VIJAYAWADA Phone 6376
ఉదయం
* * Regd No. H. 203

విశాలాంధ్ర

702317

సంపుటి 16, సంచిక 123] విజయవాడ 26—7—1966 మంగళవారం [6 పేజీలు 10పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

ఇండొనీషియా కొత్త మంత్రివర్గం

జకర్తా, జూలై 25

ఇండొనేసియా కొత్త మంత్రివర్గం 29 మంది సభ్యులతో నేడు ప్రకటింపబడింది. సైనికాధికారి సుహార్తో మంత్రివర్గ అధ్యక్షమండలి అధిపతి. ఆదంమాలిక్, ఇదం ఖాలిద్, సుల్తాన్ హమెంగ్‌కు బువోనో, నసూటీ హర్దజాతినరో మిగతా సభ్యులు. అధ్యక్షుడు సుకర్నో ప్రధాన మంత్రి పదవిని కోల్పోయారు.

జాతీయ ద్రోహానికి పాల్పడిన ఇందిరా గాంధీ ప్రభుత్వంపై తొలి సమ్మెట దెబ్బ

కమ్యూనిస్టుపక్ష అవిశ్వాస తీర్మానంపై చర్చకు లోక్‌సభ సమ్మతి

అభిశంసన తీర్మానాన్ని ప్రక్కకునెట్టి, మొదట అధికార తీర్మానంపై చర్చకు పాలకపక్షం ఎత్తు

కమ్యూనిస్టుపక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ, జూలై 25

రూపాయి విలువ తగ్గింపువంటి చర్యల ద్వారా జాతీయ ద్రోహానికి పాల్పడిన శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తూ కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించడానికి లోక్‌సభ నేడు సమ్మతించింది.

ఈ అవిశ్వాస తీర్మానానికి ముందు దేశ ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రకటించడంతోనే కమ్యూనిస్టు సభ్యులు శ్రీమతి రేణూ చక్రవర్తి, శ్రీ హోమీదాజీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. దానితో సభలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

అవిశ్వాస తీర్మానంపై వచ్చే సోమవారం నాడు సభలో చర్చించవచ్చునని సభా నాయకులు శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటించారు.

పాలక పక్షం మెజారిటీ పక్షం కనుక, ఈ పక్షం అభిమతం పాటించబడాలని స్పీకరు రూలింగ్ యిచ్చారు.

మొదట అవిశ్వాసతీర్మానంపై చర్చ జరగాలని కమ్యూనిస్టుపక్ష సభ్యులు పట్టుబట్టారు. ఈ సందర్భంలోనే కమ్యూనిస్టు సభ్యులు హోమీదాజీని సభనుంచి 15రోజులుసస్పెండ్ చేస్తూ పాలకపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

సభనుంచి వెళ్ళిపోవలసిందిగా శ్రీ దాజీని ఆదేశించారు.

సస్పెన్షన్ తీర్మానంగాని, అది ఆమోదించబడిన విషయంగాని, తనకు విన్పించలేదని, కనుక సభనుండి తాను కదలబోనని శ్రీ దాజీ ప్రకటించారు.

శ్రీ దాజీని బయటకు పంపడానికి స్పీకర్ మార్షల్‌ను ప్రయోగించారు. కమ్యూనిస్టు సభ్యులంతా శ్రీ దాజీకి రక్షణగా వలయంగా నిలబడ్డారు. దానితో స్పీకరు మార్షల్‌ను వెనక్కి పిలిపించారు.

అప్పుడు శ్రీ దాజీ పరాకటీర్ఘమైన ప్రసంగం చేశారు.

మరి అవిశ్వాస తీర్మానాన్ని ముందు చర్చించడానికి అనుమతిస్తారాలేదా అని శ్రీమతి రేణూ చక్రవర్తి స్పీకరును ప్రశ్నించారు.

సభలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిన వెమ్మటనే, కమ్యూనిస్టు పక్ష సభ్యుల అభ్యర్థనను తాను పరిశీలించడం సాధ్యమవుతుందని స్పీకరు సమాధాన మిచ్చారు.

ఆ దశలో శ్రీ దాజీ తనంతట తానుగా సభా మర్యాదలను కాపాడడానికి సభనుంచి నిష్క్రమించారు.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీలు, జనసంఘం బలపర్చాయి.

స్వతంత్రపార్టీ సభ్యులు, ఈ తీర్మానాన్ని బలపర్చలేదు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంతోపాటు మరొక 10 అవిశ్వాస తీర్మానాలు కూడా ప్రతిపాదించబడినట్లు స్పీకరు ప్రకటించారు. ఆ తీర్మానాలు జన సంఘ, సంయుక్త సోషలిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుల చేతను, యిద్దరు యిండిపెండెంట్ సభ్యుల చేతను ప్రతిపాదించబడినవి.

యు. పి. పరిస్థితిపై లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, జూలై 25

ఉత్తరప్రదేశ్ రాష్ట్రప్రభుత్వోద్యోగులసమ్మె ఫలితంగా అక్కడ ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించడానికై ప్రతిపక్షాలు తెచ్చిన వాయిదా తీర్మానాలను తోసివేస్తూ స్పీకరు రూలింగు ఇవ్వడంతో నేడు లోక్‌సభలో చెలరేగిన గందరగోళంవల్ల సభను ఒకగంటపాటు వాయిదా వేయవలసి వచ్చింది.

నేడు పార్లమెంటు వర్షాకాలపు సమావేశం ప్రారంభమయింది.

స్పీకర్ రూలింగ్‌ఇస్తూ చేసిన ప్రకటనను సవాలుచేస్తూ ప్రతిపక్షసభ్యులు అడుగడుగునా అడ్డుతగిలారు.

వాయిదా తీర్మానాలకు అనుమతి ఇవ్వరాదని అంటూ అంతకు ముందు హోంమంత్రి శ్రీ నందా చేసిన ప్రకటనకు కూడ ప్రతిపక్షసభ్యులు అడ్డుతగిలారు.

తన రూలింగ్ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల అడ్డుసవాళ్ళ రికార్డునుండి తొలగిస్తున్నానని స్పీకర్ ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపరిస్థితిలో కేంద్రప్రభుత్వ వైఫల్యాన్ని ప్రతిపక్షాలు నిరూపించలేవని, అందువల్ల తీర్మాన ప్రతిపాదనకు అనుమతించడంలేదనీ స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

సభ వాయిదాపడే ముందు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ యస్. యం. బెనర్జీని లోక్‌సభ సమావేశాల నుండి పదిరోజులపాటు సస్పెండుచేస్తూ ప్రభుత్వం తీసుకొనివచ్చిన తీర్మానాన్ని సభవారు 231-4 ఓటతో ఆమోదించారు.

స్వతంత్ర పార్టీ సభ్యులు తప్ప మిగతా ప్రతిపక్ష సభ్యులెవ్వరూ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

* * *

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం

బి. ఏ., బి. యస్. సి. పరీక్షా ఫలితాలు

(6 వ పేజీలో)

కాశ్మీర్ తదితర సమస్యలపై రష్యా వైఖరిలో మార్పులేదు

లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 25

భారతదేశానికి సంబంధించిన ముఖ్యాంశాలపై సోవియట్ మౌలిక వైఖరిలో మార్పేమీ లేదని, తాను ఇటీవల సోవియట్ నాయకులతో జరిపిన చర్చలవల్ల తెల్సుకోగలిగానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ లోక్‌సభలో చెప్పారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, సోవియట్ యూనియన్‌లలో తాను జరిపిన పర్యటనలపై ప్రధాని నేడు లోక్ సభలో ప్రకటన చేశారు.

కాశ్మీర్ సమస్యపై తమ వైఖరిలో మార్పేమీ లేదని సోవియట్ నాయకులు స్పష్టం చేసినట్లు ప్రధాని చెప్పారు.

పాకిస్తాన్‌తో తమ సంబంధాలను మెరుగుపర్చాలనే అభిలాషను సోవియట్ నాయకులు వ్యక్తం చేశారని, అయితే ఇందుకోసం భారత్ సోవియట్ స్నేహ సంబంధాలను పణంగా పెట్టబోమని వారు గట్టిగా చెప్పారని ఆమె తెలియజేశారు.

సోవియట్‌యూనియన్‌పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయలేదని, ఈవిషయంపై పాకిస్తాన్‌తో ఒప్పందాన్నిసైతం చేసుకోలేదని వారు స్పష్టం చేశారని ఆమె అన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్, యుగోస్లావియా అధ్యక్షులు టిటోలతో తాను జరిపిన చర్చలను ప్రస్తావిస్తూ భారత-ఐక్య అరబ్ రిపబ్లిక్‌ల మధ్య, అలాగే భారత-యుగోస్లావియా దేశాల మధ్య ఉభయుల ప్రమేయాలకు సంబంధించిన అంశాలపై ఎప్పటికప్పుడు సంప్రతింపులు జరుగుతూ వుండాలని అంగీకరించబడినట్లు చెప్పారు.

అలీనవిధానాన్ని సమర్థవంతమైన శక్తిగా రూపొందించేందుకు పరస్పర సహకారం ఉండాలనే తన అభిప్రాయాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా దేశాల అధ్యక్షులిద్దరూ అంగీకరించారని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు.

మనకు ఆందోళన కల్గిస్తున్న పాక్ సరిహద్దు అవతలి వైపు పరిణామాలను కొసిగిన్‌కు తెలియ జేశానని ఆమె చెప్పారు.

భారత - పాక్ సంబంధాలను మెరుగుపరచేందుకు, భారతదేశం ఏకపక్షంగా తీసుకొన్న చర్యలను గురించికూడా తెలియజేశానని ఆమె అన్నారు.

మన వైఖరిని ప్రధాని కొసిగిన్ బాగా అర్థం చేసుకున్నారని ఆమె అన్నారు.

పార్లమెంటు ఉభయ సభలనుంచి ఐదుగురు ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

ఉద్రిక్తవాతావరణంలో ఉభయ సభలు ఒకటిరెండుసార్లువాయిదా

న్యూఢిల్లీ, జూలై 25

పార్లమెంటు ఉభయ సభల్లో ప్రారంభమైన మొదటి రోజుననే ప్రతిపక్షాలకు చెందిన ఐదుగురు సభ్యులను పాలక పక్షం సస్పెండు చేస్తూ తీర్మానించింది.

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హోమీదాజీని పదిహేను రోజులపాటు, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీని 10 రోజులపాటు సభ నుంచి సస్పెండ్ చేయాలని సభా నాయకులు ప్రతిపాదించిన తీర్మానాలను లోక్ సభ ఆమోదించింది.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జయబహదూర్ సింగ్‌ను నెల రోజులపాటు, మహమ్మద్ ఇలియాస్‌ను ఈసమావేశ కాలమంతా సభనుంచి సస్పెండ్ చేశారు.

శ్రీ హోమీదాజీని సభనుంచి బయటకు నెట్టించడానికి స్పీకరు మార్షల్‌ను పంపించారు. ఇంతలోకి కమ్యూనిస్టు సభ్యులంతా శ్రీ దాజీ చుట్టూ వలయంగా నిలబడడంతో, స్పీకరు మార్షల్‌ను వెనక్కి పిలిపించారు.

అనంతరం శ్రీ దాజీ "సభా మర్యాదను కాపాడడానికి నేను సభనుంచి వెళ్ళిపోతున్నాను. ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మానభంగం చేస్తున్నది. దానికి ప్రజలు, దేశం త్వరలోనే అవసరమైన సమాధానం యిస్తారు." అనే ప్రకటన చేసి, సభనుండి నిష్క్రమించారు.

ఉత్తరప్రదేశ్ పరిస్థితిని చర్చించాలని కోరే వాయిదా తీర్మానాలపై సభలో రేగిన గందరగోళం సందర్భంలో ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీని పది రోజులపాటు సస్పెండ్ చేస్తూ పాలకపక్షం తీర్మానించింది.

శ్రీ బెనర్జీని సభనుంచి తొలగించడానికి తాము అనుమతించబోమని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హోమీదాజీ అన్నారు.

"ఇక్కడ తుపాకి కాల్పులకు మీరు ఉత్తర్వులు జారీచేయవలసి వస్తుంది." అని మహమ్మద్ ఇలియాస్ బిగ్గరగా అరిచారు.

సభలో మహా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడంతో, కమ్యూనిస్టు నాయకుల శ్రీ హిరెన్ ముఖర్జీ, శ్రీ హేమబారువా, మనీరామ్‌బాగ్రీలు లేచి, సభను వాయిదా వేయాలని స్పీకరును సూచించారు. ఈ సూచనను కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు.

శ్రీ బెనర్జీని సస్పెండు చేస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ మహావీరత్యాగి సూచించారు. కాని, ఈ సూచనను కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు.

చివరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి స్వయంగా సభను గంటసేపు వాయిదా వేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు.

రాజ్యసభలో ఇద్దరు సభ్యుల సస్పెన్షన్

రాజ్యసభలో సోషలిస్టునాయకులు శ్రీ రాజ్‌నారాయణ, శ్రీ గౌరిమురహరి లిద్దరిని వారం రోజులపాటు ఆ సభనుంచి సస్పెండ్ చేశారు. శ్రీ రాజ్‌నారాయణను సభ నుండి మార్షల్ బలవంతాన ఎత్తుకొని, బయటకు తీసుకెళ్ళి, వదిలివేశారు.

నేడు పార్లమెంటులో ఏర్పడిన గందరగోళ పరిస్థితివల్ల లోక్‌సభ ఒకసారి, రాజ్యసభ రెండుసార్లు వాయిదా పడినవి.

రాజ్యసభలో శ్రీ భూపేష్‌చే సభా హక్కుల తీర్మానం

స్పీకర్ రూలింగ్ వాయిదా

న్యూఢిల్లీ, జూలై 25

రూపాయి విలువ తగ్గింపు సమస్యపై గత రాజ్యసభ సమావేశంలో ప్రభుత్వం చేసిన ప్రకటనలు, ఉద్దేశ్య పూర్వకంగా సభను తప్పుదారులు పట్టించేందుకే చేయబడినవని విమర్శిస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్య సభలో సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ భూపేష్‌గుప్తా తీసుకవచ్చిన సభాహక్కుల తీర్మానంపై తన రూలింగ్‌ను తర్వాత ప్రకటిస్తానని సభాధ్యక్షులు శ్రీజాకీర్ హుస్సేన్ తెల్పారు.

ఈ తీర్మానంపై రూలింగ్ రెండు మూడు రోజుల్లోప్రకటింపబడవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ భూపేష్‌గుప్తా ప్రతిపాదించిన సభా హక్కుల తీర్మానాన్ని యస్. యస్. పి. సభ్యులు శ్రీ బి. మురహరి బలపరచారు.

విద్యామంత్రి శ్రీ చాగ్లా, ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌లు ప్రభుత్వ ప్రకటనలను సమర్థిస్తూ ప్రసంగించారు.

పార్లమెంటును మోసపుచ్చేందుకు, రూపాయి విలువ తగ్గింపు చర్యను గురించి ముందుగా పార్లమెంటుకు తెలియకుండా నే [illegible] చేసిందని [illegible] భూపేష్‌గుప్తా ప్రసంగ[illegible] విమర్శించారు.

ప్రపంచ బ్యాంకు, యితర అంతర్జాతీయ సంస్థలు రూపాయి విలువను తగ్గించమని భారత ప్రభుత్వానికి సూచించాయా అన్న ప్రశ్నకు సమాధానంగా మార్చి 30 న సభలో ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ "లేదు" అన్నారని శ్రీ భూపేష్ పేర్కొన్నారు. సభలో అడిగిన ప్రశ్న ప్రపంచబ్యాంకు ప్రతిపాదనకు సంబంధించింది అని ఆయన అన్నారు.

శ్రీ భూపేష్ ఇంకా ఇలా అన్నారు.

"మంత్రి సభలో నిజం చెప్పవలసివుంది. అబద్ధాన్ని చెప్పటం సమర్థనీయమని ప్రభుత్వం అంటానికి కారణమేమీ లేదు. ప్రపంచ బ్యాంకు ప్రతిపాదన గత రెండు సంవత్సరాలుగా వున్నదని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో వెల్లడించినట్లు పత్రికల వార్తలు తెలుపుతున్నాయి

శ్రీ భూపేష్‌గుప్తా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "మార్చి 21 న ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ రాజ్యసభలో [illegible] పార్లమెంటూ ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు రూపాయి విలువను తగ్గించే సమస్యే లేదు" అని విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు.

"మంత్రులు, వారికి గల హక్కులతో

(మిగతా 6 వ పేజీలో)

జయంతి కంపెనీ అప్పు రు. 47 కోట్లు

రాజ్యసభలో రవాణాశాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 25

ఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న జయంతీ షిప్పింగ్ కంపెనీకి 1966 జూన్ 10 నాటికి, సుమారు రూ 47.38కోట్లు అప్పులు ఉన్నట్లు తేలిందని రవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. యమ్. పునాచా ఈ రోజు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

ధర్మతేజా యిక భారతదేశం రాదలచని మాట వాస్తవమేనా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

ఆయన ఏమనుకుంటున్నారో ప్రభుత్వానికి తెలియదు. అవసరమయితే ఆయనను భారతదేశం రప్పించడానికి అవసరమయిన ఏచర్యలనయినా ప్రభుత్వం తీసుకొంటుంది శ్రీ ధర్మతేజా యిక్కడ నివాసముండని భావిస్తాము అని సంజీవరెడ్డి జవాబిచ్చారు.

ఈ కంపెనీ వ్యవహారాలకు సంబంధించిన విశేషాలు తెలుసుకోవటంకోసం కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. తిరుమలరావు ద్వారా యత్నించిన సంగతియదార్థమేనా అని కమ్యూనిస్టు సభ్యుడుశ్రీ భూపేష్ గుప్తా అడిగారు. జయంతీషిప్పింగ్ కంపెనీకి ప్రభుత్వం ఋణం మంజూరుచేసే విషయంలో శ్రీ తిరుమలరావు కంపెనీకి ప్రభుత్వానికి మధ్యవర్తిగా వ్యవహరించలేదా? అని కూడా ప్రశ్నించారు.

రవాణా మంత్రి సంజీవరెడ్డి జవాబు చెబుతూ, వున్న అవకాశాలన్నింటిని వినియోగించుకొని ప్రభుత్వం సమాచారం సేకరించిందన్నారు.

శ్రీ తిరుమలరావుకూడా ప్రభుత్వంతో సహకరించుతున్నారని చెప్పారు. ఏ సమాచారం అయినా తెలిసినంత వరకు చెప్పటానికి ఆయన సిద్ధపడ్డారని మంత్రి అన్నారు. ఏవో నాల్గు కంపెనీలు మినహా విదేశీ కంపెనీలు కూడా తమకు తెలిసిన విషయాలను చెబుతున్నవని చెప్పారు.

కంపెనీపై దర్యాప్తు జరపాలనే నిర్ణయాన్ని వదులుకోలేదని శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

ఇదంతా చూస్తే కాంగ్రెసుపార్టీ చేసిన పెద్ద మోసంలాగా కన్పిస్తున్నదని భూపేష్ గుప్తా వ్యాఖ్యానించారు.

'కంపెనీ కున్నవని చెప్పబడుతున్న అప్పులన్నీ యదార్థం కాకపోవచ్చు. నమ్మదగిన అప్పులన్నింటికి ప్రభుత్వం గ్యారంటీ ఉంటుంద'ని సంజీవరెడ్డి అన్నారు.

అక్కౌంట్ల విషయంలో కంపెనీలా నిబంధనలను జయంతీసంస్థ ఉల్లంఘించిన సంగతి యదార్థమేనని శ్రీ ఆర్. పి. సిన్హా అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి శ్రీ పునాచా అన్నారు.

కేంద్రం ఆదాయంలో లోటు పెరిగే సూచన

పార్లమెంటు సభ్యులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సమీక్షలో వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 25

రూపాయి విలువ తగ్గింపు దుష్ప్రభావం ఈ సంవత్సరం బడ్జెట్‌పై యేదీవుండక పోవచ్చు. అయితే నివారణా చర్యలు తీసుకోనట్లయితే, కేంద్ర ఆదాయంలో లోగడ అంచనాలకు మించి లోటు యేర్పడవచ్చు అని నేడు ప్రారంభమైన పార్లమెంటు సమావేశానికి దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం అందజేసిన తాత్కాలిక సమీక్షలో తెలియజేయ బడింది.

అయితేయింతవరకు రూపాయివిలువ తగ్గింపుకూ ఏలాంటి సంబంధమూ లేదని ఈ నివేదిక తెలియజేసింది.

'విదేశీవ్యాపారాన్ని జాతీయం చేయాలి'

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీ మీనన్ డిమాండ్

వేతనాల స్తంభనకుముందు లాభాలను, ధరలను అరికట్టాలని మాళవీయ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 21

విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. వేతనాల స్తంభనకు ముందు లాభాలను ధరలను స్తంభింపచేయాలని శ్రీ మాలవీయ కోరారు.

ప్రభుత్వంగత 15 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానాలు ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులకు కారణమని చెప్పుతున్న వారివైఖరిని ఖండిస్తూ, దేశ సౌభాగ్యానికి సోషలిజం ఒక్కటే మార్గమని పున రుద్ఘాటించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ దేశ ఉజ్జ్వల భవిష్యత్తు కోసం, జాతి సమస్త శక్తులను సమీకరించేందుకు నాయకత్వం పూనుకోవాలన్నారు.

శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో ఇలా అన్నారు :

గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు ఈనాటి యిబ్బందులకు కారణమని చెప్పడం చారిత్రక దృష్ట్యా సరికాదు. రాజకీయ విజ్ఞత కాదు. సాంఘికన్యాయంలోనూ,స్వావలంబన

(మిగతా 6 వ పేజీలో)

"పార్టీ అధ్యక్షుడు ఈ విషయాన్ని తప్పక గమనించాలి. ఎవరూ, ఏ పదవిలోనూ 10ఏళ్ళకంటె ఉండరాదని మనం తీర్మానించాం. ఇంకా శ్రీ......మంత్రిగాను మాత్రం పదవిలోనే వున్నారు."

"అధ్యక్షా! మన్నించాలి. మన తీర్మానం గౌరవమర్యాదలకు ఎంత దాకా [illegible] దీన్నిబట్టే తెలుస్తోంది. నేను పదేళ్ళకంటె ఏ పదవిలోనూ కంటిన్యూ చెయ్యలేదు. పదేళ్ళు [illegible] పదేళ్ళు [illegible] మంత్రిగా, [illegible] ముఖ్య మంత్రిగా, ఇప్పుడు కేంద్రమంత్రిగా....."

లక్నో విద్యార్థులపై భాష్పవాయు ప్రయోగం

లక్నో, జూలై 25

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పోరాటాన్ని బలపరుస్తూ సమ్మె చేస్తున్న విద్యార్థులపై నేడిక్కడ పోలీసులు విచ్చలవిడిగా బాష్పవాయు ప్రయోగం జరిపారు.

లక్నో యూనివర్సిటీ ఆవరణలో చేరిన విద్యార్థులను బయటకు రాకుండా నిరోధించడానికి పోలీసులు నేడు ఉదయాన యూనివర్సిటీ ఆవరణ ముట్టడించారు. ఆ వలయాన్ని ఛేదించడానికి విద్యార్థులు ప్రయత్నించారు.

విద్యార్థులు మూడు గ్రూపులుగా చీలి, పోలీసు వలయాన్ని ఛేదించడానికి ప్రయత్నించగా, [illegible] బాష్పవాయువుతో విద్యార్థులను [illegible]. [illegible] పోలీసులు [illegible] విద్యార్థులు [illegible].

విద్యార్థులు ఆ గోళాలను ఇవతలకే అప్పగించడమో లేక వాటిని గోమతి నదిలో పారవేయడమో చేస్తూవచ్చారు. 45 నిమిషాల కాలంలో 16 బాష్పవాయు గోళాలను పోలీసులు ప్రయోగించారు. [illegible] గమనించారు.

అంతకుముందు పోలీసులు ముగ్గురు విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

లక్నోలోని హజరత్‌గంజ్ ప్రాంతంలో దుకాణాలన్నీ మూసివేయబడివున్నాయి. నగరంలోని మిగతాప్రాంతాలలో కూడా నేడు వ్యాపారం పాక్షికంగా సాగుతున్నది.

అలహాబాద్ లో సమ్మె కొనసాగింపు

అలహాబాద్‌లోని 14 వేల రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ నిరవధిక సమ్మెను నేడుకూడా కొనసాగించారు. ప్రభుత్వ రోడ్డు రవాణా బస్సుల సమ్మె కూడా కొనసాగుతున్నది.

ప్రభుత్వోద్యోగుల పోరాటానికి అండగా అలహాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు రెండు రోజుల పని నిలుపుదలసమ్మెను నేడు ప్రారంభించారు. వారు సామూహిక పికెటింగును కూడా సాగిస్తున్నారు.

అలహాబాద్ హైకోర్టులో సమ్మె యథాప్రకారం సాగిపోతున్నది. న్యాయమూర్తులు, గజిటెడ్ అఫీసర్ల సహాయంతో తమ పనులు జరుపుకోవలసి వస్తున్నది.

ఉత్తరప్రదేశ్ సమ్మె విరమణ

ముఖ్యమంత్రి సుచేతా ప్రకటన

లక్నో, జూలై 25

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు తమ సమ్మెను విరమించారని ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను, సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, పరిష్కరిస్తుందని ఆమె తెలిపారు.

ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ విషయం వెల్లడించారు.



విశాలాంధ్ర

ఇందిరాగాంధి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

పార్లమెంటు గత సమావేశంలో రూపాయి విలువ తగ్గించే ప్రతిపాదన ఏదీ లేదని విస్పష్టంగా ప్రకటించి, ఆ సమావేశం ముగిసిన తరువాత అట్టి చర్యను తీసుకున్న ఇందిరాగాంధి ప్రభుత్వం పార్లమెంటును, తద్వారా భారత ప్రజలను అతి హేయంగా మోసగించింది.

ప్రజాస్వామ్యవాదులమని చెప్పుకొనే ప్రతి ఒక్కరూ ఈ జాతీయ విద్రోహ చర్యను అభిశంసించడం కనీస ధర్మం. అందుకే, భారత కమ్యూనిస్టుపార్టీ ఈ సమావేశంలో ఇందిరాగాంధి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించుతూంది. స్వతంత్రపార్టీ మినహా పార్లమెంటులోని అన్ని ప్రతిపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడానికి నిశ్చయించాయి.

స్వతంత్రపార్టీపార్లమెంటరీబోర్డు తమపార్టీ వేరే ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని నిశ్చయించింది కాని పార్లమెంటులోని స్వతంత్రపార్టీ గ్రూపు, ఒక పర్యాయం తీర్మాన ప్రతిపాదనకు నిర్ణయంచేసిన తరువాత, ఉపసంహరించు కోవడం సరికాదన్నఅభిప్రాయానికివచ్చింది.

రూపాయివిలువ తగ్గింపు చర్య ప్రతిపక్షాల అవిశ్వాసాన్నే కాక పాలకవర్గ పక్షంలో కూడా తీవ్ర అవిశ్వాసం పొందిన విషయం రహస్యమేమికాదు, కాంగ్రెస్‌లో వామపక్ష దృక్పథానికి చెందిన శ్రీ కృష్ణమీనన్, శ్రీ మాలవ్యా మొదలైన వారేగాక మితవాద వర్గానికి చెందిన శ్రీ మురార్జీ దేశాయి, శ్రీ టి. టి. కృష్ణమాచారి తదితరులు కూడా ఇందిరాగాంధి ప్రభుత్వ చర్య దేశానికి తీరని అపచారం చేసిందని కాంగ్రెస్ కార్యవర్గసమావేశంలోఖండించారు. ఈ చర్య రూపాయి విలువతోబాటు దేశం విలువను కూడా తగ్గించిందని విమర్శించారు.

అమెరికా వత్తిడికి లోబడి ఈ చర్య తీసుకోలేదని ఆర్థికమంత్రి శ్రీ సచిన్‌చౌదరి, ప్రధానిశ్రీమతిఇందిరాగాంధి, కేంద్ర మంత్రులు శ్రీ మెహతా, శ్రీ సుబ్రహ్మణ్యంగార్లు చెబుతూ వచ్చినమాటలు ఎంత బూటకమో, ఎంత మోసమో మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వెల్లడించిన విషయాలనుబట్టి రుజువైంది. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలపేరుతో అమెరికా, ఏవిధంగా గత రెండు మూడేళ్ళుగా రూపాయి విలువ తగ్గింపుకై నిత్యం వత్తిడి చేస్తూ వచ్చిందో శ్రీ టి. టి. కె సవివరంగానే తెలియజేశారు.

పార్లమెంటు గత సమావేశంలో రూపాయి విలువ తగ్గింపుపట్ల సర్వేసర్వత్రా ప్రాతికూల్యం వెల్లడైంది. అందుచే శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం కావాలనే పార్లమెంటు వెనుకమాటున రూపాయి విలువ తగ్గించే చర్యను తీసుకొనడానికి సమకట్టింది.

భారత స్వతంత్ర ఆర్థిక ప్రతిపత్తికి తీరనిముప్పు తేనున్న ఈ కుట్రను కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్షాలు ముందుగా పసికట్టడం వలననే దేశ ప్రజలందరినీ మేల్కొల్పడానికి పార్లమెంటు గత సమావేశంలో ఈ విషయమై పదేపదే ప్రభుత్వాన్ని నిలవేసి ప్రశ్నించడం జరిగింది. కాని ఒకవైపున, తెరవెనుక రూపాయివిలువ తగ్గింపునకు సన్నాహాలు జరుపుతూనే, మరోవైపున అట్టి ప్రతిపాదన ఏదీలేదని చెప్పి ఇందిరాగాంధి ప్రభుత్వం పార్లమెంటును నమ్మించి ద్రోహంచేసింది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది అతిఘోరమైన, హేయమైననమ్మకద్రోహం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తామే మచ్చుతునకలని నిత్యం చెప్పుకొనే కాంగ్రెస్ పాలకులు సిగ్గుతో తల వంచుకోవలసిన విషయం. ప్రజాస్వామిక వాదులమని చెప్పుకొనే ఎవరైనా ఇందిరాగాంధి ప్రభుత్వం జరిపిన ఈ నమ్మక ద్రోహాన్ని ఖండించక తప్పదు. ఇది ఒక పార్టీ రాజకీయ సమస్య కాదు ప్రజలు ఎన్నుకొన్న పార్లమెంటు సర్వసత్తాక ప్రతిపత్తికి సంబంధించిన సమస్య.

పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు [illegible] సమర్థించినంతమాత్రాన సరిపోదు పార్లమెంటు సర్వసత్తాక ప్రతిపత్తికి జరిగిన ఘోరాపచారానికి, దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి సంభవించిన ముప్పుకు కాంగ్రెసు సభ్యులు తమ అసమ్మతిని, నిరసనను పార్లమెంటు వేదికపైనుండే తెలియజేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారా? లేక పార్టీ ప్రయోజనాల పేరుతో మౌనం వహించుతారా? అని దేశ శ్రేయోభిలాషులు, దేశ ప్రజలందరూ వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

రూపాయి విలువ తగ్గింపుపట్ల దేశ ప్రజల ఆగ్రహావేశాలను, తీవ్ర వ్యతిరేకతను ప్రతిబింబించడానికేగాక, దేశ ఆర్థికస్వాతంత్ర్య పరిరక్షణకు, పార్లమెంటు సర్వసత్తాక ప్రతిపత్తిని నిలబెట్టడానికి భారత కమ్యూనిస్టుపార్టీ ఇందిరాగాంధి ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం ప్రజాస్వామిక శక్తులన్నిటి తోడ్పాటును పొందుతుందనడం నిస్సందేహం.

కలరావ్యాధి నిరోధానికి తక్షణ చర్యలు

వర్షాలు ప్రారంభం కావడంతోనే రాష్ట్రంలో కలరావ్యాధి కూడా వ్యాపించడం మామూలు అప్పుడే హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో కలరావ్యాధి ప్రారంభమైందని వార్తలు తెలుపుతున్నాయి. మహబూబ్‌నగర్‌లో 41 మందికి ఈ వ్యాధిసోకి ముగ్గురు మరణించారు. వరంగల్‌జిల్లాలో ఈ వ్యాధి సోకి నందుకు పలువురను ఆస్పత్రిలో చేర్చారు.

ఈ సంవత్సరం మొదట్లోనూ దేశంలో ఎక్కువ ఉధృతంగా ఈ అంటువ్యాధి ప్రబలే సూచనలున్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను హెచ్చరించింది. వర్షాలు ప్రారంభమై వారం రోజులు తిరగకముందే నాల్గు జిల్లాల్లో ఈవ్యాధి ప్రారంభమైందంటే ఈఏడాది ఎంత పెద్ద మొత్తున, ఎంత శీఘ్రంగా ఈవ్యాధి నిరోధానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ కృషిచేయవలసి ఉంటుందో ఒక హెచ్చరికగా భావించవలసి ఉంటుంది.

గత సంవత్సరం కలరావ్యాధి వ్యాపించినప్పుడు అనేకప్రాంతాల్లో కలరా నిరోధక ఇంజక్షన్లు లేక సకాలంలో వైద్యసహాయం లేక అనేకులు మరణించారు.

అందుచే ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సకాలంలో కలరావ్యాధి నిరోధక ఔషధాలను సరఫరా చేయడం, అవసరపు సిబ్బందిని సంసిద్ధ పరచడం అవసరం. వ్యాధి ఉధృతరూపం దాల్చకముందే ప్రభుత్వంఇందుకు తగుజాగ్రత్తలు తీసుకొంటుందని ఆశిస్తున్నాం.

ప్రతిష్ఠ పోగొట్టుకొన్న పార్లమెంటు ఏమంటుంది?

స్వాతంత్ర్యానంతరం ఇటీవల జరిగిన మహాద్రోహం వెనువెంటనే సోమవారంనాడు పార్లమెంటు వర్షర్తు సమావేశం ఆరంభం కాబోతూంది. ఇటీవలనే రనయెడ ఎంతో నిర్లక్ష్యంగా, నిరసనగా వ్యవహరించిన తీరును అది ఏ విధంగా పరిగణిస్తుందో చూదామని మనదేశంలోనేకాదు, విదేశాలలోని మన మిత్రులు కూడా గమనించుతూ వున్నారు. వాషింగ్టను ఆదేశాలమీద భారత దేశపు రూపాయి విలువను తగ్గించడం జరిగింది. ఆ విషయమై పార్లమెంటును పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేది ప్రపంచమంతటా అపఖ్యాతి పాల్పడింది. ఆ విషయంలో పార్లమెంటును అదినుంచీ మోసం చేస్తూ వచ్చారు.

శ్రీ భూపేష్ గుప్త

అందుచేత ఈ ద్రోహాన్ని విచారించేటందుకు పార్లమెంటును పిలవవలసివుంది. కుంచించబడిన తన ప్రతిష్ఠను, తగ్గించబడిన తన విలువను అది నిలబెట్టుకోవాలి.

భారత ప్రజల సర్వతంత్ర స్వతంత్రతకు మూర్తిమంతం అంటూ బూర్జువా పాలకులు నిరంతరం దబ్బాకొట్టే ఈ మహాసంస్థకు తాము చేసిన అపచారం ఎంతటిదో ఇందిరాగాంధి ప్రభుత్వానికి ఇంకా అర్థము అయినట్లు తోచదు. ఈరాజకీయ సిద్ధాంతము గురించి మా ఆలోచనలు మాకున్నాయి. వాటి నన్నింటినీ ఇక్కడ చెప్పనక్కరలేదు.

ఒక్క విషయం మాత్రం గమనించ తగివుంది. పార్లమెంటుకు చెందిన విషయంలో అమెరికా సామ్రాజ్య వాదులకి కలుగ చేసుకొనే హక్కు యివ్వబడిందనీ, ఈ వ్యవహారంలో ప్రస్తుత కేంద్రప్రభుత్వం అమెరికాతో సహాసరి చేయి కలిపిందనీ రూకవిలువ తగ్గింపు వలన అర్థమవుతూంది.

మొదట కనిపించే దానికన్న భవిష్యత్తులో దీనివలన విశేష ప్రమాదంవుంది.

అమెరికనుల జోక్యం

రూక విలువ తగ్గింపుతోపాటు మన రాజకీయ వ్యవస్థలో అమెరికను సామ్రాజ్య వాదులు బాహాటంగా కలగచేసుకోవడం కూడా జరుగుతూందనీ, ఆ జోక్యం కలిగించుకొనే అవకాశాన్ని భారత ప్రభుత్వమే కలిగించడం దాని ప్రమాదాన్ని ఎంతో ఎక్కువ చేస్తున్నదనీ మనం ఎప్పుడూ మరచిపోకూడదు.

ఈ బేరంలో పార్లమెంటుయొక్క ప్రత్యేకాధికారాన్ని కుదువ పెట్టేశారు. అమెరికా ఆదేశాలకు సిగ్గు విడిచి తల ఒగ్గిన జనమే ఇప్పుడు పార్లమెంటులో తమకున్న మెజారిటీని వినియోగించుకొని పెడతారు(?). ఒక పతనంనుంచి వేరొక పతనం.

అదృష్ట వశాత్తూ పార్లమెంటు సమావేశం జరుగుతున్న ఈ దశ కేవలం దుష్టంగానే లేదు. దానిలో కొంత మంచి కూడా వుంది.

మనదేశ ప్రజలు రూక విలువ తగ్గింపునకూ, ఈ ద్రోహానికీ ఎంతో దేశభక్తి ఆవేశంతో ఎదురు తిరిగేరు. వారి కోపమూ, అసహ్యం దేశం నలుమూలలా అనేక రూపాలలో బహిర్గత మవుతూంది.

నిజానికి ప్రజలలో ఒక నూతన చైతన్యం, పోరాట దీక్ష వెల్లివిరియడం కనపడుతూంది. ఒక మహా దేశంయొక్క భవిష్యత్తుతో జూదమాడి ఎవ్వరూ తప్పించుకుపోనివ్వడం జరగదని మన పాలకులకూ, ప్రపంచానికీ కూడ అది హెచ్చరిక చేస్తూంది.

ప్రజాజీవితంలో వచ్చిన ఈ నూతన ఘోరణులను మనం గమనికలోకి తీసుకోవాలి. ఏమంటే, అవమానానికి గురిఅయిన పార్లమెంటూ, ద్రోహానికి గురిఅయిన జాతీ జేశాన్ని కాపాడుకొనేటందుకు కావలసిన అధికారాలను సంపాదించవలసింది ఇక్కడనే.

భారతదేశపు ఉన్నత సాంప్రదాయాలను విస్మరించి కాంగ్రెసు పాలకులు భారతదేశ భవిష్యత్తును అమ్మకానికిపెట్టి, పార్లమెంటు ప్రతిష్ఠనూ, సర్వతంత్ర స్వతంత్రతనూ అర్థశూన్యం చేసినప్పుడు జాతీయజీవన కేంద్రం పార్లమెంటు భవనంనుంచి ప్రజాకార్యాచరణ రంగాలకు బదిలీ అవుతుంది. తప్పదు. అక్కడే జాతీయ జీవనంలో నిర్ణాయకపాత్ర వహించే పోరాటాలు జరిగేదీ, విజయం పొందేదీ ఇక్కడనే.

రూకవిలువ తగ్గించడం ఎలాగూ జరిగిపోయింది. ఇక శాంతంగాదానినిసర్దుకోవడం తప్ప మరో మార్గం ఏమున్నదని అభిప్రాయం కలిగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూంది.

కాని ఈ మోసకారి వాదనను పూర్తిగా నిరాకరించాలిసిందే. ఏమంటే రూక విలువ తగ్గింపుమీద పోరాటం యింకా ముగియలేదు. పైగా అది నూతన రూపాలలో విస్తరిస్తూంది.

అమెరికా ఒత్తిడులకూ దేశీ విదేశీ గుత్త వ్యాపారుల కుట్రలకూ వ్యతిరేకంగా, వారికి తొత్తులుగా వున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చెయ్యాలి. వారి ఆశలను వమ్ము చెయ్యాలి. చేయగలముకూడా.

మన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో తీవ్రమయిన మార్పులకోసం పోరాడవలసిన అవసరం ఈనాడున్నంతగా ఎన్నడూలేదు ఎంతో హెచ్చుగా ఆ పోరాటాన్ని విస్తరింపచేసే అవకాశం ఈనాడుంది. మనల్ని చేయెత్తి పిలుస్తుంది కూడా.

పార్లమెంటులో ముఖాముఖి అవకాశం ముఖ్యం కావాలి. ప్రతిపక్షంలోని ప్రజాతంత్ర వాదులూ, పాలకపార్టీలోని అభివృద్ధికర శక్తులూ తమ పాత్రను తెలివిగా, దక్కగా నిర్వహిస్తే కించపరచబడిన పార్లమెంటు ప్రతిష్ఠను పునరుద్ధరించవచ్చు. అంతే కాదు, అమెరికను వొత్తిడులకూ, ప్రభుత్వపు లొంగుబాటు పోరణులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి ప్రోత్సాహం కూడా లభిస్తుంది.

ప్రతిఘటనకై ఐక్యం కండి

దేశభక్తియుత, ప్రజాతంత్ర శక్తులన్నీ కలియగల, కలియవలసిన ఘట్టం ఇది. రూక విలువ తగ్గింపు జాతికే ప్రమాదం.

పార్లమెంటును మోసగించి రూక విలువను తగ్గించడంలో ప్రభుత్వం మొత్తంగా చేసిన నేరాలన్నింటినీ స్పష్టపరచాలి. తరువాత ప్రభుత్వముయొక్క, గుత్త వ్యాపారులయొక్క కుచ్చితపు ఎత్తులను ఎదుర్కొనేటందుకు పూనుకోవాలి.

రూపాయి విలువ పునరుద్ధరించ లేక పోయినా, ఆ ద్రోహాన్ని వుపయోగించుకునే వారికి ద్రోహాన్ని సమర్థించే వారికి కనీసం కాళ్ళకింద మంటలు పెట్టగలం.

ఆర్థిక అధికార స్వాధీనానికిప్పుడు వాషింగ్టను, న్యూయార్కులలో జరిగిందనీ, అశోక్ మెహతా, సుబ్రహ్మణ్యం గార్లిద్దరూ అమెరికనులచేతిలో వట్టి పనిముట్లుగా వుపయోగపడినా వ్యక్తిగతంగా ఆ కుట్రలో పాల్గొన్నారనీ నేటంవరకి తెలిసిపోయింది.

ప్రధాని ఇందిరాగాంధీకి అనుభవంలేదు. ఆర్థిక వ్యవహారాలు తెలియవు. దానికితోడు బూర్జువా వర్గ పరిపాలనఎడ ఆమెకుగలభక్తి విశ్వాసాలు గాఢం. వీనిని వుపయోగించుకొని ఆమె మంత్రివర్గ సహచరులు కుట్రపన్ని ఆమెమెడకు కూడా తగిలించారు. అయితే ఆమె ఇంకా అర్థం చేసుకోలేదు తన్ను తప్పుదారి పట్టించిన పద్ధతి నామె ఎప్పటికన్నా తెలుసుకో గలదో లేదో...

ఏ ఘట్టంలో ప్రధానమంత్రి రంగంలో ప్రవేశించారో ఇంకా నిగూఢంగానే వుంది. అయితే ఈబేరంలో ప్రధానికి సలహాయిచ్చిన పెద్ద మనుష్యులీ యిద్దరేనన్న విషయం రహస్యమేం కాదు. అసలు ద్రోహులు వారే.

దేశీ, విదేశీ బడా వ్యాపారుల అనుంగు మిత్రుడయిన ఆర్థికమంత్రి శచీన్ చౌధురిని అంగీకరింప చేయడం వారికి గగనం కాదు.

అమెరికను అంతిమ సందేశంతోనూ, ఆర్థిక పాండిత్య ప్రకర్షగా వినిపించిన అశోక మెహతా వాగాడంబరంతోనూ మంత్రివర్గంలోని ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా చేతులు ఎత్తేశారు.

మంత్రివర్గం పాత్రకూడా ఇక్కడ చెప్పక తీరదు. ఏమంటే విధాన నిర్ణేతలుగా పని చేస్తున్నవారు తమ అధికారాన్ని వల్లగా పడుబు కోవడానికి సంకోచించలేదు. వాస్తవం తన ఆదేశాలను జారీ చేశాక రూకవిలువ తగ్గింపును తమ ఆమోదం తెలిపి, దానికి 'స్వదేశీ' ఆకారం కల్పించారు.

ప్రధాని మార్గం చూపలేకపోయారు. అశోక్ మెహతా, సుబ్రహ్మణ్యంగార్లు వదాయించి, బూకరించారు. రాజ్యాంగపట్టం ఒకటుందనే ఆలోచన, మంత్రివర్గ వ్యవస్థను సంబంధించిన నియమాలు నీటగలిపారు. మంత్రివర్గం మొత్తంగా ఏకగ్రీవంగా ఆ నిర్ణయం తీసుకొన్నదనే సంగతి వేరే చెప్ప పనిలేదు.

రూక విలువ తగ్గింపువంటి సమస్యలను కొద్దిగంటల కాలంలో అర్థం చేసుకోగలపాటి మేధావులు మన మంత్రివర్గంలో లేరు. బ్రిటిషువాళ్ళకు వర్తకాధికారం ఇచ్చే ఆ దేశాలను జారీచేయడానికి మొగలు పాదుషాలు కూడా కొంత ఆలోచించారు.

బడ్జెట్ సమావేశం జరిగిన ఆ మధ్య కాలంలో రూక విలువ తగ్గింపు సమస్య పదే పదే వచ్చింది. దానికి అనుకూలంగా పార్లమెంటులో ఒక్కరయినా మాట్లాడలేదు. ఆ విషయంమీద మాట్లాడిన వారంతా ఎంతో ఆందోళన కనబరిచారు. తమ వ్యతిరేకత స్పష్టంచేశారు. అలా తెలిపిన వారిలో చాల మంది కాంగ్రెసువారులూ వున్నారు.

సభ్యులు తమపై ప్రశ్నలవర్షం కురిపించినప్పుడు, మంత్రులు వాటికి సమాధానం చెపుతూ, రూపాయి విలువ తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదని పార్లమెంటు ఉభయ సభలోనూ విస్పష్టంగా ప్రకటించారు. అటువంటి ప్రతిపాదనకూడ ఏదీ లేదన్నారు.

కాబట్టి లాంఛనంగా తీర్మాన మేదీ చేయక పోయినప్పటికీ, ఈ సమస్యపై పార్లమెంటు తన అభిప్రాయాన్ని ప్రకటించలేదని చెప్పడం సరికాదు.

రూపాయి విలువ తగ్గింపుసమస్య చర్చకు వచ్చిన పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోనే మంత్రులు రూపాయి విలువ తగ్గింపుకై పథకాన్ని తయారు చేస్తూవున్నారనేది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నది.

మోసపుచ్చటమే వారి ఉద్దేశ్యం

కాబట్టి పార్లమెంటును మోసపుచ్చటమే మంత్రుల ఉద్దేశం. మామూలు పార్లమెంటరీ వ్యతిరేక సరళిలో యిది కనీ వినీ ఎరుగని సంగతి. పార్లమెంటు కన్నుగప్పడమంటే, రూపాయి విలువ తగ్గింపు నిర్ణయానికి అవకాశమే ఉండదని అశోక మెహతా సుబ్రహ్మణ్యం లాంటిమంత్రివర్యులకు వారి రాజపోషకులైన అమెరికా సామ్రాజ్యవాదులకు తెలుసు కాబట్టే, పార్లమెంటును ఇలా మోసం చేయడం జరిగిందని ఇక్కడ చెప్పవలసి వుంది.

పార్లమెంటు సమావేశాన్ని వాయిదావేసిన నెల లోగానే రూక విలువ తగ్గింపు నిర్ణయాన్ని ప్రకటించారు. వచ్చే సమయంలో ఈనిర్ణయాన్ని ప్రకటించాలనేదికూడా ఈ కుట్రలో భాగమే. ఇదివరకేనిర్ణయమైపోయింది. కాబట్టి ఇక గతజల సేతుబంధనంవల్ల ప్రయోజనం లేదని పార్లమెంటుకు చెప్పడమే దీని ఉద్దేశం. ఎందుకంటే కనీసం కాంగ్రెసు సభ్యులైనా, తమ కోపాన్ని దిగమింగి పార్టీవిప్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించక తప్పదని వీరి భావన.

ఈ కాంగ్రెసు సభ్యుల ఆసరాతోనే అశోక్ మెహతా లాంటివారు అధికార పదవులకు ఎగబాకారు. కాబట్టి వీరితోనూ, ఇటువంటివారికి ఆలవాలమయిన ప్రభుత్వం తోనూ తాడోపేడో తేల్చుకొంటారో లేదో, ఆ సంగతి కాంగ్రెస్ సభ్యులకే వదిలి పెడుతున్నాం.

అయితే కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులంటే లెక్కాపక్కాకు రాని దద్దమ్మలుగా చూడబడ్డారనే విషయాన్ని వారు కాదనలేని సత్యం. పార్టీ కార్యవర్గ సమావేశంలోనూ, లేక సర్వసభ్య సమావేశంలోనూ వాళ్ళు ఎంత ఆగ్రహమైనా ప్రదర్శించవచ్చు; ఎంత ఆవేశంతోనైనా ప్రసంగించవచ్చు; అయితే పార్లమెంటు వేదికపై ధైర్యంగా ఏదో ఒకటిచేస్తే తప్ప వారికి గౌరవం దక్కదు వారి గౌరవం, వారి నిజాయితీ, ఆత్మాభిమానం - ఇవన్నీ ఒక కఠిన పరీక్షను ఎదుర్కొనున్నాయి.

దేశాన్ని పార్లమెంటును అవమానానికి గురిచేసిన వీరికి తాము ఏమి చేయబోతున్నామో ముందుగా తెలియజేయటం సాధ్యం కాదని వాదించే ధైర్యం వచ్చింది. "బడ్జెట్ ప్రవేశపెట్టే రోజుకు ముందు ఎవరైనా బడ్జెట్ ప్రతిపాదనలు బహిరంగపరుస్తారా" అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక నీ చెప్ప దంటు ప్రశ్నలు ఎగ్గూ, సిగ్గూ లేనివారు మాత్రమే ఇలా వాదించగలరు.

మొదటి విషయం: రూక విలువ తగ్గింపు బడ్జెట్ ప్రతిపాదన కాదు. ఇది ప్రభుత్వ విధానాలకు సంబంధించిన అతి ప్రధానమైన నిర్ణయం దేశ స్వాతంత్ర్య ప్రతిపత్తికి ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయం." ఇప్పటి తరాలేకాక, రానితరాలవారు కూడా రూక విలువతగ్గింపుకు మూల్యం చెల్లించవలసివుంది.

పార్లమెంటుకు తెలియకుండా రహస్యంగా రూకవిలువ తగ్గింపుకై ప్రభుత్వం సన్నాహాలు చేసుకొంటూవుండగా, ఇటువంటి చర్య వాంఛనీయమా, కాదా అనే విషయాన్ని చర్చించే అవకాశాన్ని పార్లమెంటుకు ఇచ్చి వుండవచ్చు. రూక విలువ తగ్గింపుకు మరో ప్రత్యామ్నాయ చర్యలు సూచించే అవకాశాన్ని ఉద్దేశ పూర్వకంగానే పార్లమెంటుకు ఇవ్వలేదు.

అమెరికా ఒత్తిడిని తట్టుకోవడానికి రూక విలువ తగ్గింపుకు అవకాశం లేకుండా జేయడానికి సోవియట్ లాంటి మిత్రదేశంతో సంప్రదించడం కూడా జరగలేదు.

ఏది ఏమైన, జాతి సార్వభౌమాధికారాన్ని బజారు పెట్టడానికి, ప్రాణప్రదమైన దాని ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి, అనులోమా, ఒక పరాయి దేశం ఆజ్ఞపై ఇలాంటి ఘోరమైనపని చేయడానికి ఏ ప్రభుత్వానికి హక్కులేదు.

రెండవవిషయం: ఇందులోయిమిడివున్నది ప్రభుత్వం తీసుకోనున్న చర్యను ముందుగా తెలియజేసే సమస్య ఒకటేకాదు. మంత్రులు కొన్ని సందర్భాలలో పార్లమెంటులో ప్రశ్నలకు సూటిగాసమాధానాలివ్వకుండా తప్పుకోవడమో లేకపార్లమెంటు నిబంధనలననుసరించి కొన్ని ప్రశ్నలకు సమాధానాలివ్వ నిరాకరించడమో జరుగుతుంటుంది. కాని రూక విలువ తగ్గింపు విషయంలో, ప్రభుత్వం ఆ విధంగా సూటి సమాధానాలివ్వకుండా తప్పుకోనూలేదు. సభ్యులకు సమాచారం అందజేయకుండా వుండే హక్కులకును పార్లమెంటు నిబంధనల క్రింద ప్రభుత్వానికి లభించదని చెప్పనూలేదు.

పైపెచ్చు పైనపేర్కొన్నట్లు రూక విలువ తగ్గింపు జరగదని మంత్రులు పార్లమెంటుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విషయమై ప్రభుత్వం ఖచ్చితమైన సమాధానమిచ్చింది.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఒకానొక విషయాన్ని రహస్యంగా వుంచడానికై బహిరంగ ప్రకటనలు చేయకుండా మంత్రులు పార్లమెంటులో తప్పుకొనటం ఒకటి. తాము చెప్పుకున్నది, సత్యానికి పూర్తిగా విరుద్ధమని తెలిసికూడా మంత్రులు అబద్ధ ప్రకటనలు చేయటం మరొకటి. పార్లమెంటును మోసం చేయడానికి బుకాయించడానికి ఎట్టిపరిస్థితిలోనూ, ఏ మంత్రికీ హక్కులేదు.

బ్రిటిష్ పార్లమెంటు ఉదాహరణ

ఒకానొక స్త్రీతో తనకుగల సంబంధాల విషయమై పార్లమెంటులో అబద్ధమాడినందుకు బ్రిటిష్ కాబినెట్ మంత్రి ప్రొఫ్యూమో ప్రభుత్వంనుండి రాజీనామా చేయడమేకాక, రాజకీయాలనుంచి విరమించుకోవలసిన విషయం గుర్తుంచుకోవాలి.

పార్లమెంటుకు అబద్ధంచెప్పిన మంత్రిఇక పదవిలో ఉండకూడదనేది అందరూ అంగీకరించిన సూత్రం. అంతేకాదు, ప్రొఫ్యూమో తన వ్యక్తిగత విషయమై చిన్న అబద్ధమాడినందుకు మాక్‌మిలన్ ప్రభుత్వం అల్లాడి పతనమయ్యే ప్రమాదంలో పడ్డది. సమస్యను మొదట ప్రతిపక్షాలే లేవనెత్తినప్పటికీ కన్సర్వేటివ్‌పార్టీ సభ్యుల సంకుచితమైన పార్టీ ప్రయోజనదృష్ట్యా నోరు మూసుకొని ఊరుకోవడానికి సమ్మతించలేదు.

అయితే భారత దేశంలో ప్రధాని అబద్ధాలాడే మంత్రులను వెళ్ళిపొమ్మని చెప్పడానికి మారు వాక్కును అడుకోవడం చూస్తున్నాము. అంతేకాక, వాళ్ళు ప్రజలకు హితబోధ చేయడానికి కూడా అనుమతించబడుతున్నారు.

మంత్రులు సమిష్టిగానూ, వ్యక్తిగతంగానూ లోక్‌సభకు జవాబుదారీవహిస్తున్నారు. లోక్‌సభ వారియందు విశ్వాసం వుంచినందువల్లనే వారు అధికారంలో వుండగలుగుతున్నారు.

రూక విలువ తగ్గింపు విషయం ఒకవైపు పార్లమెంటుకు తెలియనీయకుండా మరొకవైపు అమెరికా బ్రిటిషు ప్రభుత్వాల ద్వారా ఆ దేశాల పెట్టుబడిదారులకు ఈ విషయం తెలియపరచడం వల్ల పార్లమెంటుకు వారు చేసిన ద్రోహం తీవ్రాతి తీవ్రమైనది.

ఈ విదేశీ వ్యాపారులకు, వారితో మిలాఖత్ అయిన భారతీయ గుత్తపెట్టుబడిదారులకు ముందుగా ఈ విషయం తెలియజేయడం వల్ల భారతదేశానికి ఎంత నష్టం కలిగించిందో ఇంకా బయటికి పొక్కలేదు.

ప్రభుత్వం ఈ చర్య తీసుకొనే ముందు భారతదేశ గుత్తపెట్టుబడిదారులతో కొన్ని వర్గాలు ప్రభుత్వంతో సమాలోచనలుజరుపుతున్నట్లు సూచనలు వున్నాయి.

భారతదేశాన్ని నష్టపరిచే కొన్ని ఆర్థిక బేరసారాలు జరిగివుంటాయి. కొన్ని కంపెనీలు తృటిలో కోట్లకొలది డబ్బుచేసుకొన్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి.

ప్రభుత్వంచే యిలా అవమాన పరచబడిన పార్లమెంటు యిప్పుడేమి చేయబోతుందనే విషయమై ప్రజలు పెట్టుకోవడం అనవసరం. అధికారంలోవున్న పార్టీకి పెద్ద మెజారిటీ వుంది. ప్రభుత్వం తన పార్టీలోని నిజాయితీపరుల మనస్సాక్షిని వెక్కిరించడానికి చేయవలసినదంతా చేసింది.

అంతేకాదు: వచ్చే జనరల్ ఎన్నికలలో తమకు టికెట్లు లభించవనే భయంతో కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వంపై బహిరంగంగా తీవ్రమైన విమర్శలు చేయకపోయే ప్రమాదముంది. పరిస్థితిని ప్రతిపక్షం వినియోగించుకొంటాయని వారిని బెదరగొట్టడం కూడ జరుగుతుంది.

కాబట్టి కాంగ్రెస్ సభ్యులు ఈ సమస్యపై విప్ ఆదేశాలిచ్చే పద్ధతికి స్వస్తిచెప్పాలనీ, తమకు స్వేచ్ఛగా ఓటువేసే అవకాశం కలుగజేయాలనీ కోరకపోవచ్చు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించనున్న విశ్వాస రాహిత్య తీర్మానంపైననే ముందుగా చర్చజరగటం న్యాయమైనప్పటికీ ప్రభుత్వం మొదట రూక విలువ తగ్గింపునే చర్చకుపెట్టి ప్రభుత్వ నిర్ణయానికి పార్లమెంటు ఆమోదముద్ర వేయించుకోవచ్చు. వాస్తవంలో ప్రభుత్వం అధికారంచెలాయించ బడక పూర్వం సభ్యులకు ఏ విధమైన సంజాయిషీ చెప్పుకొనేహక్కు దానికిలేదు.

పార్లమెంటులో ప్రభుత్వం ఏమి నాటకమాడినప్పటికీ, దేశ గౌరవాన్ని పరాయి వారికి తెగనమ్మిన విద్రోహచర్యకు వ్యతిరేకంగా ఆందోళనోద్యమం తీవ్రతరంగా కొనసాగుతుంది.

అంతేకాదు, దేశాన్ని పరిపాలించడానికి కాంగ్రెస్‌పార్టీ అయిదేళ్ళక్రితం పొందిన అనుమతికి జీవసమాధి జరిగిపోయింది.

ఈ సంవత్సరంలో, కేంద్రప్రభుత్వం గద్దె దిగాలని కోరుతూ సెప్టెంబరు 1 న పార్లమెంటు ముందు మహాప్రదర్శన జరుపవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుకు ప్రత్యేక ప్రాముఖ్యముంది.

పార్లమెంటు ముందు ప్రదర్శన, దానికి సన్నాహాలు - ఇవి, అమెరికా సామ్రాజ్య వాదులకు ప్రభుత్వ లొంగుబాటుకు వ్యతిరేకంగా ప్రజల ఆగ్రహానికి చిహ్నాలు ఇవి దేశరాజకీయ జీవితాన్ని మహోన్నత స్థాయికి తీసుకొనిపోగలవు.

ప్రజాభిప్రాయం నిరంతరం జాగరూకమై, సమీకృతమై వుండేతప్ప పార్లమెంటు ఇప్పుడున్న స్థితిలో జాతీయ ప్రయోజనాల మాట అటుంచి, తన సార్వభౌమ హక్కులనే రక్షించుకోగలదని అనుకోలేము.

కాంగ్రెసువారిలోని కార్యకర్తలకుసాటు తోటి ప్రజల సమైక్య కార్యాచరణవల్లనే, దేశం అధోగతి పాలుకాకుండా అరికట్టగలం.

ప్రజలు వేల సంఖ్యలో సెప్టెంబరు 1 న పార్లమెంటు ముందు ప్రదర్శనలు చేయక తప్పదు. వెనువెంటనే ప్రజావాణి పార్లమెంటు భవనం గోడలను చీల్చుకొని లోపల ప్రతిధ్వనించాలి.

పరీక్షా ఫలితాలు

(6వ పేజీ తరువాయి)

72 73 7579 80 87 318 451 52 54 55 58 59 65 నుండి 69 76 78 81 84 85 86 91 97 501 03 07 661 నుండి 64 68 71 72 75 78 80 నుండి 88 89 90 92 95 700 12 24 823 25 32 34 38 39 40 49 50 55 58 61 68 70 72 76 79 81 నుండి 86 88 92 94 95 99.

1900 01 03 04 05 07 08 09 10 14 15 17 18 19 21 22 24 25 28 29 29 30 33 34 36 37

2144 88 89 91 92 95 96 98 99 200 06 08 09 12 14 15 16 20 22 24 25 27 30 33 35 39 39 40 44 45 47 49 51 54 418 19 21 22 23 24 25 23 28 30 31 32 33 34 35 36 37 38 42 43 44 45 46 47 49 50 51 53 56 57 59 60 64 67 72 73 555 56 57 59 59 61 62 63 65 66 67 69 75 78 79 84 86 37 92 600 01 04 05 08 09 10 12 14 15 23 25 26 29 30 31 32 35 36 37 38 39 40 41 42 43 44 46 47 50 51 52 54 55 57 58 59 60 61 62 63 66 68 69 70 71 72 79 80 83 85 86 87 89 90 92 95 96 97 98 99 701 02 04 07 08 09 10 14 15 17 18 19 20 22 23 24 25 28 31 35 71 72 73 74 78 79 84 86 88 నుండి 92 94 నుండి 99 301 02 03 05 07 969

3057 నుండి 60 63 64 69 69 72 73 75 79 81 84 89 91 92 94 101 03 నుండి 06 09 11 17 19 23 240 44 49 51 63 67 77 78 79 99 301 02 03 10 16 17 19 21 417 559 59 64 66 67 73 నుండి 76 78 79 80 82 86 నుండి 89 92 94 95 96 601 02 03 10 12 13 16 17 20 22 23 24 25 27 28 29 30

ఆప్షనల్ పార్టు II

మేథమెటిక్స్ పార్ట్ I: 28 29 254 57 59 60 61 63 65 67 77 82 87 89 95 300 02 05 09 10 11 12 16 22 24 29 621 775 81 83 85 93 95 96 98 99

1040 57 451 52 55 58 66 68 76 78 79 530 662 823 24 25 28 34 36 39 40 44 50 55 58 61.

2118 83 90 91 92 95 97 200 07 08 09 10 12 13 17 19 20 22 24 27 29 30 33 35 39 39 40 44 45 48 47 49 51 54 369 71 73 559 61 63 87 92 601 04 05 10 15 771 72 78 79 932.

3062 66 68 72 73 76 78 79 81 85 89 90 243 49 50 51 52 59 59.

ఫిజిక్స్ I

27 28 29 30 256 59 60 61 63 64 76 82 87 89 95 300 24 25 29 33 38 58 403 16 19 21 23 27 625 31 36 52 773 75 81 83 84 85 86 88 89 90 94 95 96 99 935 38 37

1083 40 51 58 62 68 83 71 84 88 89 91 04 93 163 61 73 80 81 87 88 453 65 67 69 78 592 825 28 34 38 42 44 58

2117 19 95 98 200 06 07 15 16 47 48 373 74 77 82 91 418 556 59 63 66 78 86 600 01 04 10 12 21 23 771 73 79 929 31 36 42.

3053 60 66 76 86 89 90 92 106 11 23 54 55 58 57 59 61 240 43 49 50 58 63 67 586.

కెమిస్ట్రి

29 39 32 35 38 37 39 297 88 307 09 10 12 16 24 29 33 49 58 60 70 88 93 96 97 99 99 401 09 10 16 19 20 21 27 633 41 53 775 84 86 89 93 94 99 804 14 15 17 19 20 27 29 32 35 36 38 41 43 45 50 51 935 40

1071 82 84 87 88 91 93 94 96 98 99 101 05 07 12 13 15 18 20 23 35 36 45 47 48 49 51 58 61 62 64 65 67 69 72 75 81 83 292 93 98 467 69 76 78 79 86 91 97 501 03 06 12 97 98 600 03 05 61 62 80 84 715 20 823 24 25 28 30 32 34 36 38 39 40 44 49 50 55 58 61 67 72 81 83 84 85 86 89 90 95 900 01 02 03 05 09 10 15 24 25 26 28 29 30 36 37

2117 19 22 24 29 88 90 91 96 99 200 06 07 09 09 12 13 19 20 22 27 29 30 33 35 38 39 49 44 45 47 369 71 72 73 77 78 418 26 35 39 43 47 57 558 59 63 66 84 88 87 92 600 01 05 09 10 12 15 23 30 37 41 43 49 54 55 57 60 62 65 68 69 76 86 92 99 707 17 18 19 23 35 72 79 96 800 04 05 929 38 43 47 50 55 58 60 61 62 63 64

3066 69 72 75 76 78 79 81 84 92 104 09 17 18 250 52 83 302 13 17 21 22 432 559 59 64 66 67 69 74 77 78 86 92 94 617 46

బోటనీ పేపర్ I: 32 33 35 36 37 38 40.

357 59 60 63 64 66 70 71 72 80 82 83 85 86 98 99 400 01 04 641 809 17 19 20 27 36 45 47 939.

1101 12 13 18 23 24 26 35 47 49 51 53 56 61 62 64 65 67 800 481 84 85 86 91 97 501 05 06 07 12 863 64 68 71 75 78 81 85 86 89 90 92 93 95 700 12 24 868 72 81 86 88 90 92 94 95 97 99 901 02 03 05 07 09 14 15 18 19 21 22 26 30 35.

2423 24 25 28 32 33 34 35 36 37 33 43 45 46 47 49 50 53 60 64 72 829 31 32 37 33 46 47 58 65 68 69 76 79 83 85 86 87 89 90 92 95 99 707 17 18 22 24 25 31 35 86 89 90 92 800 02 04 05 07.

3277 79 301 02 03 10 16 17 22 23 568 78 80 82 86 88 89 94 601 02 10 12 13 23 24 25 28.

జువాలజీ పేపర్ I

33 36 37 38 40 353 57 63 71 72 74 82 85 93 400 01 637 804 05 14 10 20 32 35 39 43 45 47 50 942.

1080 82 84 86 87 88 91 93 101 05 07 12 13 19 20 23 24 26 33 35 36 45 47 43 47 50 58 81 82 85 87 213 95 300 02 485 97 501 03 06 07 12 600 01 03 63 75 80 81 82 83 85 86 90 92 700 13 832 88 90 92 97 900 01 02 07 10 11 14 18 22 30 33

2122 26 421 23 24 31 36 49 50 53 57 60 64 72 631 32 38 59 65 69 72 74 79 85 87 89 90 92 95 97 99 701 04 07 17 19 20 22 24 25 31 35 86 88 89 90 91 92 96 800 02 04 05 07 951 70

3074 277 79 301 03 16 17 21 22 23 477 80 584 63 74 76 78 80 82 88 95 601 02 10 12 18 20 23 24 25 29 30 47

హౌస్ హోల్డు ఆర్ట్స్ I

1632 93 195 700 27 3620 22 23 24 25 27 28 30

స్టాటిస్టిక్స్ I

254 56 57 59 59 60 63 64 65 67 61 77 82 721 1033 40 49 51 52 53 57 1451 54 55 1550 84 3057 58 59 80 62 63

జువాలజీ I

403 10 21 23 27 1163 67 80 81 87 3103 04 05 06 09 11 18 23

ఈ నెంబర్ల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటించబడును: 213 413 1042 1185 1479 1674 1865 1875 1913 2127 2247 2453 2465 2596 2664 2678 3087 3119 3309 3561 3570 3603.

ఈ నెంబర్ల పరీక్షలు [illegible] చేయడమైనది: 622 643 2421 2592 2593 2603 2775 2156 2357 3215 3300 3313.

బి. కాం. డిగ్రీ

మొత్తం సబ్జక్టు: 43 49 51 52 53 58 57 59 51 60 64 66 68 69 70 71 76 74 75 76 77 79 80 334 39 42 46 47 47 50 52 53 54 57 59 60 61 62 64 66 67 69 70 71 73 75 76 77 79 83 514 15 17 31 33 36 40 41 43 44 47 2257 59 60 66 70 71 75 79 81 82 86 90 93 95 99 303 05 06 92 3324 25 23 27 29 31 32 33 34 36 37 39 40 41 43 44 46 47 49 50 52 53 56 57 60 61 64 65 66 67 69 70 72 77.

పార్టు I (A) ఇంగ్లీషు I: 45 49 55 61 62 65 72 81 97 109 1333 35 39 40 41 43 56 [illegible] 65 60 516 19 20 21 29 2723 30 35 42 45 13.బి

2261 64 65 67 69 74 76 78 80 83 35 91 92 97 98 301 02 403 05 06 3330 35 42 45 49 55 65 71 78 79 3475.

పార్టు I (B). సెకెండ్ లాంగ్వేజ్

తెలుగు I

42 44 నుండి 47 49 50 54 55 61 62 63 67 72 79 81 97 1333 37 40 43 45 48 51 55 59 63 1519 20 21 24 25 28 29 21 30 32 34 35 37 39 31 45 2251 61 నుండి 65 67 72 73 74 77 78 80 83 84 85 87 88 89 91 92 98 300 01 02 04 402 07 3330 42 45 51 54 55 59 62 63 68 71 73 74 7576 496

పార్టు II (సబ్జక్టులు)

ఎకనామిక్స్ - I: 42 45 46 47 49 50 54 55 62 63 67 72 79 1333 37 39 40 41 43 45 48 55 56 58 63 65 67 518 20 21 25 29 37 38 39 42 46 606.ఏ 06.ఏ 2251 61 62 63 64 68 69 76 80 83 84 85 87 91 97 334 95 3331 35 42 45 54 55 58 71 75 76 78

బిజినెస్ ఆర్గనైజేషన్, మేనేజిమెంట్ I: 42 44 46 47 50 54 61 62 63 65 67 79 336 35 37 38 39 40 41 43 45 55 56 59 60 61 516 13 19 20 25 27 29 31 32 35 37 38 39 41 42 46. 2251 61 62 63 64 67 68 69 72 73 74 76 77 78 80 84 85 87 89 92 97 98 301 02 04 93. 3330 31 35 43 51 54 55 58 68 69 71 73 74 78 79 7 418 93.

కమర్షియల్ జాగ్రఫీ

42 45 46 47 55 63 67 72 79 81 1337 41 43 45 51 56 58 63 65 69 516 13 17 20 21 25 26 27 29 30 32 35 39 42 45 46 1606 2259 62 63 67 73 74 76 83 89 92 97 98 2302 04 94 3330 31 35 42 51 54 55 58 62 63 68 71 73 79 3496 1344 72 74 78 1523 2274 3495

ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

మాస్కో, జూలై 24: వివిధ దేశాలనుండి వచ్చిన 6 వేల మంది మనస్తత్వ శాస్త్రజ్ఞులు నేడు మాస్కోలో అంతర్జాతీయ మహాసభను ప్రారంభించారు. [illegible] ఈ మహాసభ 7 రోజులపాటు జరుగుతుంది.

గ్రాసంలేక పశువులు మరణిస్తున్న వరంగల్ జిల్లా

ప్రభుత్వం తగు సహాయచర్యలు గైకొనాలని

జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

వరంగల్, జూలై 22

వరంగల్ జిల్లాలో వర్షాభావంవల్ల ఏర్పడిన కటకట పరిస్థితులలో పశుగ్రాసం కొరత మరింత బాధాకరంగా మారింది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే తగిన సహాయపడాలని జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానించింది, ఢిల్లీ మహా ప్రదర్శనకు వంద మందిని పంపించాలని కూడా నిర్ణయించింది.

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం జూలై 15, 16 తేదీలలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు జాతీయ, రాష్ట్ర సమితుల నిర్ణయాలపై నివేదించారు.

సమితి ఈ రెండు రోజుల సమావేశాలలోను ముఖ్యంగా జిల్లాలో ప్రజల ఆహారపరిస్థితి, గడ్డి కొరత కరువు పరిస్థితులనుగురించి చర్చించి క్రింది తీర్మానాలను చేసింది.

"మొత్తం జిల్లాలో ఈ సంవత్సరం. సకాలంలో వర్షాలుపడనందున పునాసపంట, వేసిన వేరుశనగ, సజ్జ, పప్పుజొన్న, మొక్కజొన్న, పెసర, వరినారు, మొలకపైట్ల పూర్తిగా యెండిపోయినవి. పశువులకు మేత లేక, ముఖ్యంగా వరంగల్ తాలూకా, జనగామ తాలూకా, మానుకోట తాలూకాల్లో కొన్ని గ్రామాలలో రైతులువెళ్లి ఆకులు కోసుకవచ్చి వేస్తున్నారు. గడ్డివున్నప్రాంతాలకువెళ్ళి ఏడు రూపాయలకు గడ్డిమోపుకొని తెస్తున్నారు. అయినా గడ్డి దొరకటంలేదు. పశువులు బక్కచిక్కి చనిపోతున్నవి. అంటురోగాలు కూడ వస్తున్నవి. పశువుల బాధలు చూడలేక రైతులు ఒకటిరెండు చోట్ల ఆత్మహత్యలు చేసుకున్నట్లు కూడ వార్తలు వస్తున్నవి. రైతులు తమ దగ్గర వున్న విత్తనపుగింజలు భూమిలోవేశారు. మొలకలు ఎండిపోయినందున, తిరిగి వర్షాలు పడితే వరినారు పోసేటందుకు విత్తనాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు లేనందున షావుకార్లు రైతులకు అప్పులు ఇవ్వటంలేదు. రైతుల బాధలు ఇబ్బందులను గురించి చర్చించి జిల్లాకలెక్టరు కార్యాలయానికి త్వరలో ఆకలియాత్ర జరపాలని సమితి నిర్ణయిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించి, ఇండో-అమెరికన్ ఫౌండేషన్ ఒప్పందంచే అమెరికన్ సామ్రాజ్యవాదులకు లొంగి, భారత ప్రజలకు తీరని ద్రోహం కావించింది. దీనిపై జిల్లా ప్రజల్లో ప్రచారం చేసి, సెప్టెంబరు 1 వ తేదీన ఢిల్లీలో జరుగబోయే మహాప్రదర్శనకు కనీసం వందమందినైనా పాల్గొనే విధంగా చూడాలని నిర్ణయం తీసుకోబడింది.

ఉత్తర వియత్నాం పట్టణాలైన హనోయ్ హైఫాంగ్‌లపై అమెరికన్ సైన్యాలు బాంబులువేసి, పౌరులను చంపిన కిరాతక చర్యలను ఖండించుతు, ఆ దేశము నుంచి అమెరికన్ సైన్యాలు వెంటనే వైదొలగి జినీవా ఒప్పందం ప్రకారం వియత్నాం ప్రజలకు తమ యిష్టమొచ్చిన ప్రభుత్వాన్ని నిర్ణయించుకొనేటందుకు అవకాశం కల్గించాలని తీర్మానించారు.

మానుకోట తాలూకా పెద్ద ముప్పారం గ్రామ వ్యవసాయ కార్మికులు. తమ న్యాయమైన కోర్కెల కొరకు, పోరాడుతుండగా, పోలీసులు నవసరంగా జోక్యం కల్గించుకొని, తమ ప్రతిష్ఠ కొరకు, వ్యవసాయ కార్మికులను. పీడించే దురుద్దేశంతో యజమానులతో కలిసి అబద్ధపు కేసులుపెట్టి 40 మందిని కొన్ని నెలల నుంచి అనవసరంగా కోర్టులచుట్టు తిప్పటాన్ని ఖండించారు. వెంటనే కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు.

వరంగల్ తాలూకా పర్వతగిరి గ్రామ నెహ్రూ మెమోరియల్ హాస్టల్ విద్యార్థులు, అక్కడ వార్డనైన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒక నెల హాస్టలు నడిపి, తొమ్మిది నెలలునడిపామని ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకొనిదొంగ లెక్కచూపినందుకు అధికారులకు విద్యార్థులు ఆ ఫిర్యాదును పంపారు. దీనిపై విచారణ జరుగుతున్నది. ఫలితంగా కక్షతో ఈ సంవత్సరం హాస్టలు నడపటం లేదు. వెంటనే కొత్త వార్డన్‌ను నియమించి, హాస్టల్‌ను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

వరంగల్ తాలూకా పర్వతగిరి గ్రామంలో హరిజనులు సేద్యం చేసుకుంటున్న 60 ఎకరాల (సర్వేనంబరు 731) గల భూమిని, వరంగల్ తాలూకా కాంగ్రెస్ వారికి, రాజకీయ బాధితులకు ఈ భూమిని, అన్యాయంగా పట్టా చేశారు. దీనిని ఖండించుతు ఈ పట్టాను రద్దుచేసి న్యాయంగా కబ్జా వున్న హరిజనులకు పట్టా చేయాలని కోరారు.

రక్షణ సైనికులపై మిజోల కాల్పులు

షిల్లాంగ్, జూలై 23

బర్మా సరిహద్దుకు దగ్గరలోవున్న [illegible] సబ్‌డివిజన్‌లోని నాంగా గ్రామానికి దగ్గరలో భారత రక్షణదళం మీద మిజో తిరుగుబాటుదార్లు కాల్పులు జరిపారు

[illegible], మెషినుతోపులతో నింపిన కొండ అంచులనుంచి మిజోలు [illegible] కాల్చారు. [illegible] రక్షణ సైనికులు ఎదురుకాల్పులు జరిపారు. కొంతసేపున్న తరవాత మిజోలు అరణ్యాలలోకి పారిపోయారు. నష్టాల వివరాలు తెలియరాలేదు.

రిట్రెంచ్‌మెంటులో నూతనకార్యవిధానం

నూనెకంపెనీల సంసిద్ధత

న్యూఢిల్లీ, జూలై 22

రిట్రెంచ్‌మెంటును సంబంధించి ఎక్కువగా యిబ్బందులను తీర్చే కొన్ని కార్య విధానాలను, అమోదించడానికి దాదాపు సుముఖంగా వున్నట్లు పెద్దవైన రెండు ప్రైవేటు నూనె కంపెనీలు. కార్మిక, ఉపాధిశాఖ కార్యదర్శి సి. సి. మాథ్యూసు సూచించినట్లు భావించబడుతున్నది. అయితే యీ కార్య విధానాలు. పరిమితమైన కాలం వరకే. ఉపయోగించాలనీ, నిరవధికంగా, యీ కార్య విధానాన్ని ఉపయోగించేది లేదని కూడా ఈ కంపెనీల మానేజిమెంటులు తెలియ పరచినవని కూడా భావించబడుతున్నది.

ఈ ప్రత్యేక కార్య విధానాన్ని సంవత్సరం చివర సమీక్షించుతారు.

కంపెనీలలో మిగులు ఉద్యోగులు ఉన్నప్పుడు వివరాలతో సహా నోటీసుబోర్డుమీద ఉద్యోగులు మిగులు సంఖ్యలను వేస్తారు. ఈలాంటి సమాచారం నోటీసుబోర్డు మీద వేసేటప్పుడు. ఆయా సంస్థలకు. ఉద్యోగులకు తెలియపరుస్తారు.

కార్మిక, ఉపాధిశాఖ కార్యదర్శి మాథ్యూ సూచనల తర్వాత యీ చర్యలను నూనె కంపెనీలు రెండు అనుసరించాలని అనుకొంటున్నాయి. అయితే ఉద్యోగులు యెక్కడెక్కడ మిగులు అయ్యారో కారణమేమిటో కూడా ఉద్యోగుల ప్రతినిధులతో చెప్పవలసి వుంటుంది స్వచ్ఛంద పదవీ విరమణ పథకాలకు సంబంధించి కూడా, ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదించడానికి యేమైనా అభ్యంతరాలు వున్నాయేమో తెలియచేయవలసిందిగా ఆయన నూనెకంపెనీలకు సూచించారు.

ఇండోనీషియా నూతన మంత్రివర్గం

సుకర్నో - సుహార్తో సంప్రతింపులు

జకార్తా, జూలై 22

ఇండొనేసియా నూతన మంత్రి వర్గ స్వరూపం గురించి నిర్ణయం చేయడానికి అధ్యక్షుడు సుకర్నో, సైనిక నాయకుడు జనరల్ సుహార్తోలు నేడుతుదిసారి సంభాషణలు జరిపారు. నూతన మంత్రి వర్గం గురించి ఆదివారం నాడు ప్రకటన వెలువడుతుందని అనుకుంటున్నారు.

కొత్త మంత్రుల పేర్ల కోసం ఎదురు తెన్నులు చూస్తూ ఇండొనీషియాలోని వ్యాపార సంఘాలన్నీ తమ వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేసి కూచున్నాయి. ఎవరు ఆర్థికమంత్రిఅవుతారన్నది ప్రతీవారూ ఎదురు చూస్తున్న ప్రశ్నగా ఉంది.

పాక్ స్వతంత్ర వైదేశిక నీతి

కొత్త విదేశాంగమంత్రి విశదీకరణ

కరాచీ, జూలై 21

పాకిస్తాన్ స్వతంత్ర, ఇస్లామిక్, జాతీయ దృక్పథంతోకూడిన" వైదేశిక నీతిని అనుసరిస్తున్నదని పాక్ క్రొత్త విదేశాంగమంత్రి షరీఫుద్దీన్ పిర్జాదా నేడిక్కడ ప్రకటించారు.

కేవలం పాకిస్తాన్ ప్రయోజనాలు మాత్రమే పాక్ విదేశాంగ విధానానికి మూలకందంగా వుంటాయని ఆయన వక్కాణించారు.

షరీఫుద్దీన్ పిర్జాదా రావల్పిండినుండి యిక్కడకు వచ్చారు. పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలకు అండగా నిలబడుతుందని ఆయన ఉద్ఘాటించారు.

తిరుగుబాటుదార్ల కేంద్రానికై అన్వేషణ

షిల్లాంగ్, జూలై 23

మిజో కొండజిల్లా ఉత్తర భాగంలో కోలాసిబ్, ఐజాల్‌ల నడుమ ఎక్కడో తిరుగుబాటుదార్ల ముఠాలు వున్నవనే అభిప్రాయంతో రక్షణ దళాలు దానికై తీవ్రంగా అన్వేషణ సాగిస్తున్నాయి.

అగస్టు మధ్యభాగంలో ఆ ప్రాంతంలో సమావేశం జరపడానికి తిరుగుబాటు నాయకులు ప్రయత్నిస్తున్నట్టువార్తలు వస్తున్నాయి.

భూగోళపు ఆంతరిక్ష వల్కాన్ని గురించి పరిశోధన

భూగోళముపై పొరను, దాని అంతర్భాగానికి మధ్య నుండే పొరను గురించి తెలుసుకోవడానికి సోవియట్ యూనియన్‌లోని శాస్త్రజ్ఞులేగాక, అమెరికన్ శాస్త్రజ్ఞులుకూడా ప్రయత్నిస్తున్నారు.

ఈ సందర్భంలో హిందూమహాసముద్రంలో పరిశోధనలు జరుపుతున్న "విత్యాజ్" అనే నౌకలోని శాస్త్రజ్ఞులు భూగోళపు అంతర్భాగాన్ని, దానిపైపొరను వేరుచేసే పొరతాలూకు ముక్కలని విశ్వసించబడే రాతిముక్కలను తవ్వి తీయగల్గారు. ఆ రాతి ముక్కలు ముదురు ఆకుపచ్చ రంగులో వున్నాయి. మెడగాస్కర్‌కు తూర్పున సముద్రపు అడుగున వున్న భూమిలో 19 వేల అడుగుల లోతున బెజ్జం పొడిచి, అక్కడ నుంచి ఆరాతి ముక్కలను తీశారు. అలాంటి రాతి ముక్కలు ఇంతవరకు ఎవరూ చూడలేదు. అవి భూగోళపు అంతరిక వల్కం తాలూకు ముక్కలే అయి వుండాలని ఆ నౌక మీద పనిచేసే సముద్ర శాస్త్రజ్ఞుడు గ్లెబ్ ఉదింత్సేవ్ అభిప్రాయ పడుతున్నారు. ప్రపంచంలోని ప్రముఖ భూ రసాయన శాస్త్రజ్ఞులైన ఎకడమీషియన్ అలెగ్జాండర్ వినోగ్రదోవ్ పై అభిప్రాయాన్ని బలపరుస్తున్నారు.

ఆ రాతి ముక్కలను పరిశీలించగా వాటిలో లోహపుపాలు చాలా ఎక్కువగా వున్నదని తేలింది. (నొవోస్తి)

వియత్నాం పోరాటంపట్ల భారతప్రభుత్వం వూగిలాసటు వైఖరి:

బందరు సంఘీభావ సభలో శ్రీ పిల్లలమర్రి నిశితవిమర్శ

బందరు, జూలై 24

వియత్నాం స్వాతంత్ర్య పోరాటంపట్ల భారత ప్రభుత్వపు వూగిసలాట వైఖరిని, శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు బందరు సంఘీభావసభలో నిశితంగావిమర్శించారు

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదుల కిరాతక చర్యలను నిరసిస్తూ, వీర వియత్నాం ప్రజలపట్ల సంఘీభావం ప్రకటిస్తూ, బందరు పట్టణంలో వివిధ కార్మిక సంస్థల ఆధ్వర్యానజరిగిన పెద్దవూరేగింపులో 600 మంది కార్మికులు పాల్గొన్నారు. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీనుండి బయలుదేరిన ఊరేగింపు "అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి." "వీర వియత్నాం వర్థిల్లాలి" వియత్నాంపై అమెరికాబాంబులదాడిని వెంటనే ఆపాలి" మొదలైన నినాదాలతో పురవీధులనుండి టౌనుహాలు చేరింది.

వీర వియత్నాం ప్రజలపట్లవారి పోరాటానికి అండదండలను ప్రకటిస్తూ జరుపబడిన బహిరంగసభకు డాక్టర్ పప్పా వెంకటరామ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రధానోపన్యాసంచేశారు.

అధ్యక్షులు శ్రీ వెంకటరామశాస్త్రి జెనీవా వప్పందాన్నిఉల్లంఘించి ధ్వంసంచేసి వియత్నాంలో అమెరికా మారణహోమం సాగిస్తోందన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై దీర్ఘకాలంగా పోరాటం సాగిస్తున్న వియత్నామ్ ప్రజలు అమెరికా సేనలను ఎదుర్కొని వీరోచితంగా పోరాడుతున్నారని. ఇండియా ప్రభుత్వం వూగిసలాటలు ఆడుతోందని. ఆ వూగిసలాటలు మాని వియత్నాం ప్రజల పోరాటాన్ని ఎట్టి షరతులు లేకుండా బలపర్చాలని డిమాండ్ చేశారు. శ్రీ పిల్లలమర్రి యిలా వుపన్యసించారు.

'వియత్నాం ప్రజలు వీరోచితంగాబలమైన సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అనేక త్యాగాలు చేసి స్వాతంత్ర్యపరిరక్షణచేసుకొన్నారు. వారి పవిత్రపోరాటం ప్రపంచశాంతి కొరకు. స్వాతంత్ర్యం కొరకు పోరాడే వారందరి పోరాటం, అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆసియాలో వియత్నాంను స్వాధీన పరచుకొని మొత్తం ఆసియానే కబళించాలని చూస్తున్నారు. భారత ప్రభుత్వం స్వాతంత్ర్యపోరాట సాంప్రదాయాలకు, నెహ్రూ విధానాలకు తిలోదకాలు వదలి వూగిసలాట విధానం అవలంబిస్తోంది. ఈమధ్య ఇందిరా గాంధీ అమెరికా పర్యటనకు వెళ్ళి అక్కడ అమెరికన్ సామ్రాజ్యవాదుల మెప్పుకొరకువియత్నాంలో అమెరికా దుర్యంకు జాన్సన్‌కువున్న కష్టాలను అర్థం చేసుకొన్నానని విస్మయవిడవిప్రకటించింది. మాస్కో 'యాత్ర' బయలుదేరి వెళ్ళుటకు ముందు జెనీవా సభ మాదిరి సభ జరపాలని కోరింది. అంతే గాని అమెరికా బాంబు దాడులను ఖండించలేదు. సైన్యాలు వెనుక్కు వెంటనే రావాలని డిమాండు లేదు. జెనీవా సభ అధ్యక్షురాలుగా భారతదేశం వియత్నాం ఎడల తన కర్తవ్యాన్ని నిర్వహించకుండా అమెరికన్ సామ్రాజ్యవాదుల కుపయోగపడేటట్లు ప్రవర్తిస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదుల వత్తిడికిలొంగి, రూపాయి విలువ తగ్గించింది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మామూలు ప్రజల జీవిత విధానం మరీ కష్టంగావున్నది. వియత్నాంఎడల ఇందిరాగాంధీమాస్కోయాత్రఅనంతరంకొంత మారింది. బాంబులదాడిని ఖండించింది. సంతోషం. ఇంతటితోసరిపోదు. వియత్నాం ప్రజల పోరాటాన్ని బలపర్చాలి. సామ్రాజ్యవాదుల సైన్యాలు అక్కడలేకుండా వెనక్కి పిలిపించాలి, అప్పుడే అక్కడ శాంతి ఏర్పడుతుంది. అందుకు బలమైన ప్రజా వుద్యమం నిర్మించాలి."

తర్వాత న్యాయవాదులు శ్రీ పేరిన కృష్ణమూర్తి, శ్రీ ఇ. పి. నారాయణరావు, శ్రీ మోదుమూడి శ్రీహరిరావు, శ్రీ జి. వి. వి. సుబ్బారావుశాస్త్రిమొదలగువారు వుపన్యసించారు

వియత్నాం ప్రజల పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూ, భారత ప్రభుత్వం వూగిసలాట విధానాన్నిమాని వియత్నాంపై అమెరికా బాంబులదాడినివెంటనే ఆపాలని, సైన్యాలను వెంటనే అక్కడనుండి వెనుక్కు రప్పించేటట్లు వత్తిడి తెచ్చి శాంతికి తోడ్పడాలని తీర్మానించబడింది. (వి. వి.)

శ్రీకాకుళం జిల్లాలో మూలబడిన 3వవంతు చేనేత సొసైటీలు

రిజర్వుబ్యాంకు నుండి పరపతితగ్గి, రాష్ట్రంనుండిరిబేటురాకపోయినదుష్ఫలితం

మాకులపాడు, జూలై 24

ఒకప్రక్క రిజర్వుబ్యాంకు నుండి ఋణ సౌకర్యం తగ్గటం, మరొకప్రక్క రాష్ట్రంనుండి రావలసిన రిబేటు బకాయిగా నిలిచి పోవటం ఫలితంగా శ్రీకాకుళం జిల్లాలోని 66 చేనేత సొసైటీలలోను మూడవవంతు మూలబడినాయి. ఒక్క రిబేటుమూలంగా సొసైటీలు తమ మూలధనంనుండి 40 శాతం కోల్పోయాయి. ఫలితంగా వేలాది చేనేత కార్మికులు పనిలేక అల్లాడిపోతున్నారు.

శ్రీకాకుళంజిల్లా మాకులపాడు శ్రీరామలింగేశ్వర చేనేత సొసైటీ 16 వ వార్షిక సర్వసభ్య సమావేశం మొన్న సంఘ భవనములో శ్రీ వి. వి. పార్వతీశంగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ పార్వతీశంగారు సభను ప్రారంభిస్తూ యీ జిల్లాలోగల 66 ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో యీ సంవత్సరం ⅓ వ వంతు మూలబడినవనిన్నీ, ఇందుకు కారణం యీ సంవత్సరం రిజర్వు బ్యాంకు ఋణ సౌకర్యము తగ్గటమేగాక, గత 15మాసాలనుండి ప్రభుత్వం నుండి సంఘాలకు రావలసిన రిబేటు పైకం అందనందున సంఘాల పెట్టుబడిలో 40 శాతం వరకు తగ్గిపోయిందన్నారు. సభ్యులకు పని కల్పించలేకపోతున్న వన్నారు. ఇందు విషయములో ప్రభుత్వంవారు సానుభూతితో సత్వర చర్య గైకొనని పక్షమున యింకా చాలా సంఘాలు పతనావస్థకు దిగజారిపోగల ప్రమాదము సంభవిస్తుందన్నారు. మరికొన్ని సంఘాలు బట్టల నిల్వలు పెరిగిపోయినందున పారిశ్రామికులకు పూర్తిపనిని కల్పించలేకపోతున్నవని తెలిపారు. ఇందుకు మాంద్యం రోజులేకాక ఇటీవలం కేంద్రప్రభుత్వమువారు. చేనేతవారు వినియోగించు నూళ్ళపై విధించిన అదనపు సుంకాల ఫలితంకూడా తోడైనదన్నారు. దేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక సంఖ్యాపరులకుజీవనవృత్తికల్పించుచున్న చేనేత పరిశ్రమాభివృద్ధికి తగినంత ఆర్థికసహాయం చేయవలసినదిగానూ, నానాటికి పెరుగుతున్న ప్రజల అభిరుచుల కనుగుణంగానూ తగిన డిజైనులలో వస్త్రాలు తయారు చేయుటకు గాను చేనేత వారికి సాంకేతిక పరికరాలు సెస్ నిధినుండి పుష్కలంగా సరఫరా చేయవలసినదిగానూ ప్రభుత్వమువారిని ఆయన కోరారు.

ప్రాథమిక సంఘాలకు నూలు సరఫరా చేయుటలోనూ, నూళ్ళ ధరలు నిర్ణయించుటలోనూ రాష్ట్ర చేనేత సొసైటీవారు చూపుచున్న అశ్రద్ధను విచారం వెలిబుచ్చారు. ఈ జిల్లాలోకొక సహకార నూలు మిల్లును మంజూరు చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చర్యను హర్షించారు.

తరువాత సంఘ మానేజరు శ్రీ కె. రామారావుగారు సమర్పించిన లెక్కలను ఆమోదించారు.

ఈ గ్రామంలోని పేద చేనేతవారు. ఆకాశాన్ని అంటిన ఆహార ధాన్యాల ధరలకు తట్టుకొనలేక వీన పస్తులకు గురియగుచున్నందున, యీ సంఘం ద్వారా ప్రతి నెలా 30 బస్తాల బియ్యం సరఫరా చేసి యీ దుర్భర పరిస్థితి నుండి కాపాడవలసినదిగా శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

సంఘపు కామన్‌గుడ్ ఫండు నుండి 6 నుండి 12 వ తరగతి వరకు యీ సంఘ సభ్యుల పిల్లలకు పుస్తకములు, ఫీజులు అందచేయుటకున్నూ. శ్రీ సభ్యులకు ప్రస్తుత కాలమున వైద్యసహాయమును అందజేయుటకున్నూ సంఘ నియమావళిని సవరణ చేస్తూ తీర్మానించారు.

బళ్లారిలో రాఘవ నాటకోత్సవాలు

('మిత్ర శ్రీ' నుండి)

హైదరాబాద్, జూలై 24

బళ్లారి ఆంధ్ర కళాసమితివారి ఆధ్వర్యాన తృతీయ రాఘవ స్మారక నాటక నాటిక. ఏకపాత్రాభినయ పోటీలు ఇటీవల జరిగేయి. [illegible] సినీహాస్యనటులు శ్రీ టి.వి. రమణారెడ్డిగారి మ్యాజిక్ ప్రదర్శనతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆ మరునాటి దినం రాత్రింబవళ్ళు 'చాణక్య' ఏకపాత్రాభినయ పోటీలు, నాటిక, నాటక పోటీలు ప్రారంభమయ్యాయి. రాఘవ కళాకేంద్రం (హైదరాబాద్) కార్యదర్శి శ్రీ శ్రీ కె. ఏ. సుబ్బారావు, స్థానిక గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఓ. సి. కె. మూర్తిగారలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

[illegible] సినీ హాస్యనటులు శ్రీ రేలంగి అధ్యక్షతవహించారు. తనకు జరిగిన సన్మానానికి జవాబు చెబుతూ శ్రీ రేలంగి తనకు రాఘవతో నాటకరంగంలో గల సాన్నిహిత్యాన్ని తెలిపారు, రాఘవకళామందిరాన్ని సర్వాంగ సుందరంగా చెయ్యటానికి నాటక ప్రదర్శనల ద్వారా తనకు తోచిన సహాయం చెయ్యగలనని హామీ యిచ్చారు బహుమతులు పొందిన నటీనటులకు. నాటక సమాజాలకు సినీ నటి కృష్ణకుమారి బహుమతి ప్రదానం చేశారు. బహుమతి ప్రదాన సభకు ఆంధ్ర కళాసమితి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. రెడ్డిగారధ్యక్షత వహించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. డేవిడ్ స్వాగతం చెప్పారు.

పోటీల ఫలితాలు: నాటకం ఉత్తమప్రదర్శన - నవ్య కళాసమితి, పెనుకొండవారి 'రాగద్వేషాలు', 2 ఉత్తమ ద్వితీయప్రదర్శన రాయచూర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌వారి 'స్వామీజీ', 3 ఉత్తమనటుడు-గుంతకల్ వాణీ నాట్యకళానికేతన్‌వారి 'చైర్మన్' నాటకంలో శ్రీ బి.వి. రామారావు. 4 ఉత్తమనటి-రాయచూర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌వారి 'స్వామీజీ' నాటకంలో శ్రీమతి స్వరూప (మద్రాసు).

నాటిక: 1 ఉత్తమ ప్రదర్శన శ్రీ రామా ఎమెచ్యూర్స్, గుంతకల్లు వారి "మహామంత్రి తిమ్మరుసు" 2 ఉత్తమ ద్వితీయ ప్రదర్శన రవీంద్ర ఆర్ట్సు గుంతకల్లువారి 'కథకంచికి' 3 ఉత్తమనటుడు; నవ్యకళాసమితి, పెనుకొండ వారి 'శిరోమణి' నాటికలో శ్రీనారాయణరావు. 4 ఉత్తమనటి రవీంద్ర ఆర్ట్సు, గుంతకల్లు వారి 'కథకంచికి' నాటికలో కుమారి పద్మాంజలి (మద్రాసు)

'చాణక్య' ఏకపాత్రాభినయం: మొదటి బహుమతి శ్రీ టి. కె. తపసాల్, కదిరి. రెండవ బహుమతి శ్రీ బి. వి. రాఘవరావు, గుంతకల్లు, మూడవ బహుమతి శ్రీ యం. శ్రీనివాసరావు, మద్రాసు.

ఉత్తమ రచన; 1 నాటకం: వినిశెట్టివారి 'పల్లెపడుచు', 2 నాటిక: మహామంత్రి తిమ్మరుసు, రచన: శ్రీ రాధా మోహన్.

ఉత్తమ రంగాలంకరణ: 1 నాటకం - నవ్యకళాసమితిపెనుకొండవారి 'రాగద్వేషాలు' 2 నాటిక: శ్రీరామా ఎమెచ్యూర్స్, గుంతకల్లు వారి 'మహామంత్రి తిమ్మరుసు' ఇవిగాక మరో 8 ప్రత్యేక బహుమతులు నటీనటులకు పంచబడినాయి.

'మహామంత్రి తిమ్మరుసు'లో తిమ్మరుసు పాత్రధారి శ్రీ ఎ. బలరాంకు ఆంధ్ర కళా సమితి అభిమానులలో ఒకరైన శ్రీ బసవన గౌడ్ ప్రత్యేక బహుమతిగా ఒక 'ఎలక్ట్రిక్ టోస్టర్' బహూకరించరు.

బహుమతి ప్రదానం చేసిన కుమారి కృష్ణ కుమారిని ఆంధ్ర కళాసమితివారు పట్టు వలువలతో సత్కరించేరు.

విజయవాడలో ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు

విజయవాడ, జూలై 25

ఆంధ్రసారస్వత పరిషత్ హైదరాబాద్ వారి "ప్రవేశ" "ప్రాథమిక" "విశారద" తెలుగు పరీక్షలు వచ్చే నవంబరు మాసములో జరుగును. విజయవాడ కేంద్రమునకు హాజరు కాగోరు అభ్యర్థులు ఆగస్టు 20 వ తేదీలోగా అభ్యర్థిపత్రములు ఉచితముగాపొందవచ్చును పూర్తివివరములకు శ్రీ వి. శ్యామసుందరదేవ్. హిందీనికేతన్, పున్నమ్మతోట, విజయవాడ.2

అంతిమ పోరాటంగా ఢిల్లీలో నిరశనదీక్షకు స్వర్ణకారుల నిర్ణయం

ఆగస్టు 9 వ తేదీ నుండి జరపటానికి ప్రదేశ్ స్వర్ణకార సంఘ నాయకుల ప్రకటన

విజయవాడ, జూలై 21

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్షులు యస్. వీరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. గోవిందాచారిగారలు యిలా తెలియజేస్తున్నారు:

విఫలమైపోయిన బంగారు కంట్రోలు సమస్య రోజు రోజుకు అపరిష్కృతముగా నిలిచిపోవుటయేగాక, ఆర్థికామాత్యులు దాన్ని మరింతగా కట్టుదిట్టం చేయాలనీ, యింతవరకు స్వర్ణకారులకు కాస్త జీవన భృతిని కల్పిస్తున్న సవరణలను సైతము లేకుండా చేయాలనీ సంకల్పించడంవల్ల పేద స్వర్ణకారులకు తీరని అపకారం జరుగుతుంది. ఈ స్వర్ణ నియంత్రణ విషయంలో పూర్తి పరిష్కారము పొంది. స్వర్ణకారులకు న్యాయం చేకూరేంతవరకు, నిరవధిక సత్యాగ్రహ కార్యక్రమములు, అటు పార్లమెంటుముందు, యిటు దేశవ్యాపితంగా అన్ని ప్రాంతాల్లోనూ ఆగస్టు 9 వ తేదీ నుండి. నిర్వహించుటకు అఖిలభారత స్వర్ణకార సంఘమువారు నిర్ణయం తీసుకొన్నారు. ఈ కార్యక్రమానికి అనుగుణముగా మన రాష్ట్రములోపటిష్టమైనకార్యక్రమమునురూపొందించుకునేందుకు. ఈ నెల 31 వ తేదీన విజయవాడలోని జ్యూబిలీ హాలులో జరుపబడు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్ అత్యవసర సర్వసభ్య సమావేశానికి యావన్మంది స్వర్ణకారులు హాజరై, అంతిమ పోరాట కార్యక్రమ విధానాన్ని రూపొందించుకొనుటలో తామెల్లరు విధిగా తోడ్పడవలసిన దిగా కోరుచున్నాము.

ఈ ఉద్యమ నిర్వహణకు అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఈ సభలో పాల్గొనువారు ప్రతి ఒక్కరూ విధిగా తమ తమ ప్రాంతాలు పర్యటించి, ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆ రోజు సభకు తీసుకు రావలసిందిగా ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా; తాలూకా; ఫిర్కా; పట్టణ సంఘాల అధ్యక్ష - కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమ నిర్వహణకు ఆయా ప్రాంతాలలో పర్యటించనున్న వారితో అన్ని విధ. ములసహకరించవలసినదిగా ప్రార్థిస్తున్నాము

'స్వర్ణకార సమాచార' సంపాదకుని ప్రకటన

ఏలూరు, జూలై 24

'స్వర్ణకార సమాచార' సంపాదకుడు శ్రీ ఎస్.కె. ని.భట్టాచార్యగారిలాప్రకటిస్తున్నారు.

"బంగారు కంట్రోలుకు వ్యతిరేకంగాదేశవ్యాపితంగా వచ్చిన ఆందోళనను నీళ్లగార్చుటకై బంగారు కంట్రోలును పరిశీలించుతామని భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు. రద్దుచేస్తారనే భ్రమలను కల్పించారు. ఫలితంగా ఆచరణలో స్వర్ణకారులు దేశవ్యాపిత పోరాటాన్ని ఆపుజేశారు.

14.6.66 తేదీన మన ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌దాసుగారితో ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరీ మాట్లాడుతూ బంగారు నగలు చేయరాదని, స్వర్ణకారులకు పునరావాసం కల్పించుటకు ప్రభుత్వంవద్ద నిధులు లేవని, బంగారు కంట్రోలు జయప్రదమైనదనీ చెప్పారు. పైగా బంగారు నగలు చేయరాదని మన సంఘం తీర్మానించాలని సలహా నిచ్చారు. కాన మన అఖిలభారత సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌దాసు నాయకత్వాన పార్లమెంటు ముందు ఆగస్టు 9 నుండి నిరవధిక నిరశనదీక్ష పూనుటకు నిర్ణయించడమైనది. మన రాష్ట్రం నుంచి నిరశన వ్రతంలో పాల్గొనుటకుగాను శ్రీ వెలివర్తి విశ్వనాథాచారి, శ్రీ ఎం. రామయ పద్మనారలు వెళుతున్నారు. దేశ వ్యాపిత పోరాటంలో భాగంగా మన రాష్ట్రంలోని అన్నిజిల్లా, తాలూకా కేంద్రములలోను మనం కూడ నిరశనవ్రతమును చేయవలసివుంది. కాన స్వర్ణకారులందరు ముందుకు వచ్చి పోరాట కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

భారత వాణిజ్య కేంద్రం

(4 వ పేజీ తరువాయి)

ట్రేడింగ్ కార్పొరేషను ఉనికిలోకివచ్చి మొన్నటి మే నెలతో 10 సంవత్సరాలుపూర్తి అయాయి. భారత-సోవియట్ వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడంలో ఆ సంస్థ ముఖ్యమైన పాత్రను నిర్వహించింది. ఆ సంస్థ ఏర్పడిన 1956-57 సంవత్సరంలో సోవియట్ యూనియన్‌తో 1.37 కోట్లు రూపాయల విలువగల వ్యాపారం చేసింది. 1963-64 నాటికి ఆ వ్యాపార విలువ 7.80 కోట్ల రూపాయలకు అభివృద్ధిచెందింది. ఎగుమతి, దిగుమతిఅనేకరకాల రకాలు కూడా పెరిగాయి. 1956-57 లో భారతదేశం, సోవియట్ యూనియన్‌కు మూడు రకాల సరుకులను మాత్రమే ఎగుమతి చేసింది. 1964-65 నాటికి 30 రకాల సరుకులను ఎగుమతి చేయసాగింది. అదే విధంగా 1957-58 లో సోవియట్ యూనియన్ నుంచి, ఎరువులు, [illegible] మాత్రమే దిగుమతిచేసుకుంది. ఇప్పుడు అదేగాక, కాస్టిక్‌సోడా, సోడాయాష్, కర్పూరం, పొలిస్టిరిని, రాంగోలైట్ మొదలైన సరుకులను దిగుమతి చేసుకుంటోంది.

భారత దేశపు వాణిజ్యాభివృద్ధి పథకాలను రూపొందించడంలోనూ, వాటిని అమలు జరపడంలోనూ యీ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసివుంది. సోవియట్‌యూనియన్, భారతదేశాలమధ్య వాణిజ్యంపెంపొందడానికది ఒక ముఖ్య సాధనంగావుంది. మాస్కోలో నెలకొల్పబడిన భారత వాణిజ్య కేంద్రం యీ మహత్తర కృషిలో తన పాత్రను విజయవంతంగా నిర్వహిస్తోంది. (నోవోస్తీవార్తా సంస్థ)

వ్యవసాయ వస్తువులధరలు

విజయవాడ, జూలై 25

విజయవాడ రీజినల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు 23 వ తేదీ నాడు అందజేసిన [illegible]నుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం			
		75 కి.	100 కి.
నంబర్లు :	విజయవాడ రు.	35.25	47.00
"	కాకినాడ	—	—
"	చిత్తూరు	35.25	47.00
అక్కుళ్ళు :	విజయవాడ	29.25	39.00
"	తాడేపల్లిగూడెం	29.25	31.00
"	కాకినాడ	—	—
"	ఆముదాలవలస	—	—
సన్న కృష్ణకాటుకలు :			
	తాడేపల్లిగూడెం	32.25	43.00
సన్నాలు :	ఆముదాలవలస	—	—
మొలకొలుకులు	నెల్లూరు	35.25	47.00
మిల్లు బియ్యం			100 కి
నంబర్లు :	విజయవాడ		76.02
"	కాకినాడ		—
అక్కుళ్ళు :	విజయవాడ		68.45
"	తాడేపల్లి గూడెం		—
"	కాకినాడ		63.46
"	ఆముదాలవలస		—
సన్న కృష్ణకాటుకలు :			
"	తాడేపల్లి గూడెం :		69.73
నంబర్లు :	చిత్తూరు		76.02
సన్నాలు :	ఆముదాలవలస		—
మొలకొలుకులు :	నెల్లూరు		76.02
వేరుశనగ			
కాయలు	విజయవాడ		147.82
"	నంద్యాల		164.02
"	ఆదోని		176.25
"	విజయనగరం		160.00
పప్పు	విజయవాడ		217.50
"	నంద్యాల		218.75
"	ఆదోని		230.00
"	విజయనగరం		240.00
నూనె	విజయవాడ		475.20
"	నంద్యాల		470.00
"	ఆదోని		460.00
"	విజయనగరం		482.22
అపరాలు			
		పాతవి	కొత్తవి
కందులు :	విజయవాడ		85.00
"	గుంటూరు		90.00
"	ఆముదాలవలస		80.00
మినుములు :	విజయవాడ		113.00
"	గుంటూరు		110.00
"	ఆముదాలవలస		97.00
పెసలు	విజయవాడ		98.00
"	గుంటూరు		98.00
"	ఆముదాలవలస		195.00
శనగలు :	విజయవాడ		144.44
జొన్నలు			
అనంతపురం	తెల్లవి		61.21
నంద్యాల	పచ్చవి		54.10
బెల్లం			
హిందుపురం :	మొదటిరకం		103.00
"	మూడవరకం		80.00
చిత్తూరు	మొదటిరకం		90.00
"	మూడవరకం		65.00
జీడిపప్పు			
వేటపాలెం	అమెరికన్ రకం		1200.00
"	దేశవాళి		1000.00
"	బద్దలు		849.86
"	ముక్కలు		718.14
మిర్చి			
జి. 2. ఒకటవ రకం గుంటూరు			500.00
జి. రెండు 2. వ రకం "			490.00
జి. 2. చర్ల రకం			400.00
నెయ్యి			
		పల్నాడు	దేశవాళి
గుంటూరులో		760.00	770.00
కొబ్బరికాయలు			
(వెయ్యింటికి ధరలు)		కొత్తవి :	పాతవి
విజయవాడ :		320.00	350.00
రాజమండ్రి :		290.00	310.00
పాలకొల్లు :		290.00	310.00
పసుపు			
దుగ్గిరాలలో :	కొమ్ములు		98.00
"	కాయలు		114.00
"	దుంపలు		105.00
కడపలో :	కొమ్ములు		98.00
"	దుంపలు		85.00

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

మధ్య ఆసియాలో వివాహాలు జరిగేతీరు

రాహత్ అవిలోవా

క్రిర్గీజియా, ఉజ్బెకిస్తాన్‌లు మధ్య ఆసియాకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇప్పుడా ప్రాంతాల ప్రజలలో పెద్ద మార్పులు వస్తున్నాయి. మొదటి విషయం నేడు మధ్య ఆసియాలో సోవియట్ దేశంలోనున్న అన్ని జాతుల ప్రజలూ మనకి కనిపిస్తారు. ఆ ప్రాంతం పారిశ్రామికవంతం అవుతూండడంవల్ల ఇతర జాతులకు చెందిన ప్రజలు అక్కడికి నిరంతరం వస్తూనే వున్నారు. ముఖ్యంగా గ్రామీణుల కదలిక ఇదివరకటికంటే చాలా ఎక్కువగా వుంది. మధ్య ఆసియాలో యీనాడు మనకి, రష్యనులు, ఉక్రేనియనులు, బైలో రష్యనులు, [illegible], మోల్దావియనులు, యూదులు, తాతార్లు, [illegible], కజక్‌లు, అజర్‌బైజానులు, జర్మన్లు, గ్రీకులు కనిపిస్తారు. గత కొలది దశాబ్దాలలోను మధ్య ఆసియా రిపబ్లిక్‌లూ, కజకస్తానూ పలు జాతుల ప్రజలతో కూడిన [illegible] తయారయాయి. అక్కడ నివసించే వివిధ జాతుల ప్రజలూ మరింత సన్నిహితులై వున్నారు. వారి మధ్య జాత్యంతర వివాహాలు ఎక్కువ తరచుగా జరుగుతున్నాయి.

కిర్గీజియా ముఖ్య పట్టణమైన ఫ్రూంజె నగరంలో, 1921-26 సంవత్సరాల మధ్య 148 జాత్యంతర వివాహాలు మాత్రమే జరిగాయి. అక్కడ ఆ అయిదేళ్ళలోనూ జరిగిన వివాహాలలో 15 శాతం మాత్రమే జాత్యంతర వివాహాలన్నమాట. కాని 1951-63 మధ్య కాలంలో ఆ పట్టణంలో రిజిష్టరయిన వివాహాలలో 4340 జాత్యంతర వివాహాలు. ఆకాలంలోజరిగిన మొత్తం వివాహాలలో అవి 27శాతం.

తమ వివాహాలెలా జరిగాయి. అనే ప్రశ్నకు వచ్చిన సమాధానాలలో 34.1 శాతం. ఒకేచోట కలసి పనిచేయటం లేక ఇరుగు పొరుగులుగా వుండటమని. 13.1 శాతం స్నేహితులు. బంధువుల ద్వారా నని, 11 శాతం సెలవులలో విహారయాత్రల జరిపినప్పుడు ఏర్పడిన పరిచయమని. 12.6 శాతం అనుకోకుండా జరిగాయనీ తెల్పబడింది.

వివాహాలకు కారణం ఏమిటని అడిగిన ప్రశ్నకు, ప్రేమ అని 71.4 శాతం మంది: ఏకస్వభావాలు కలిగివుండటమని 20.1 శాతం మంది: మధ్యవర్తుల ద్వారానని 6.4 శాతం మంది సమాధానా లిచ్చారు.

పట్టణాలలో జాత్యంతర వివాహాలు చేసుకున్న కుటుంబాలలో ఎక్కువ మంది తల్లిదండ్రులూ, పిల్లలూ రష్యన్ భాష మాట్లాడతారు. కాని పిల్లలు తరచు రెండు, మూడు భాషలు మాట్లాడుతారు. అలాంటి కుటుంబాలలోని పిల్లలు పెద్దవారైన తరువాత తాము ఏ జాతివారుగా వుండదలిస్తే ఆ జాతి వారుగా వుండవచ్చు. ఆ నిర్ణయం వారికే వదలివేయబడుతుంది. [illegible].

అందుకు కిర్గీజియాలో తీన్‌షాన్ మండలంలోని కోవాళ్కా సెటిల్మెంటులో నివసించే ఒక పెద్ద కుటుంబమే చక్కని ఉదాహరణ. 20 ఏళ్ళ వయస్సుగల కోతియన్ జాతి యువకుడైన సరాస్‌నినాచ్, 18 ఏళ్ళ వయస్సుగల కిర్గీజ్ అమ్మాయి అయిన ఆయిషని పెళ్ళి చేసుకున్నారు. వారికి 8మంది పిల్లలుపుట్టారు. వారిలో మరత్‌జెక్ అనే కడసారి పిల్లవాడు తప్ప మిగతా అందరికీ రష్యన్ పేర్లే పెట్టబడ్డాయి. అయినప్పటికీ వారి పెద్ద కొడుకు యుక్త వయస్సు వచ్చినతర్వాత తన తల్లి యొక్కజాతినే, తన జాతిగా ఎన్నుకొన్నాడు. మిగతా పిల్లలుకూడా పెద్దవారైనాకవారిఇష్టం వచ్చినజాతినే స్వీకరిస్తారని ఆ తల్లిదండ్రులు అంటున్నారు. ఈ కుటుంబంలో రష్యన్, కిర్గీజియాభాషలు మాట్లాడతారు. [illegible] భాష కూడా అర్థంచేసుకోగలరు.

ఈ జాత్యంతర వివాహాలలో విడాకులు తక్కువగానే వున్నాయి. స్థితి వివరణ లెక్కల ప్రకారం, 1935-40 సంవత్సరాలలో 16.7 శాతంగా వున్న విడాకులు. 1959-63 మధ్య కాలంలో 14.1 శాతానికి తగ్గిపోయాయి.

ఈ విడాకుల కారణాలు కూడా, ఒకే జాతి దంపతుల మధ్య జరిగే విడాకుల కారణాల వంటివేనని మరొక రకం వేరు కాదు.

రేడియో

బుధవారం — జూలై 27
శక 1888 ★ శ్రావణ 5

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, ఇతోదయం,ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 హై. వలె: 7.45 హిందీపాఠం: 8.00 అం. వా: 8.15 హిం వా: 8.30 హై. వలె: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.15 వార్తలు - వ్యాఖ్యలు: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 హై. వలె: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. రిలే: 6.00 అం. వా: 6.05 వాద్యబృందం: 6.15 ప్రాం. వా: 6.25 ప్రస్తుతాంశం: 6.30 పంటసీమలు: 7.00 తె. వా: 7.15 దీక్ష: 7.25 ముఖ్యప్రకటనలు: 7.30 ఆధునిక చిత్ర లేఖనము - ప్రసంగం: 7.40 ఈనెల పాట: 7.45 లలిత సంగీతం: 8.00 ధర్మదీక్ష - నాటిక: 8.30 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతం: 8.55 ఈ రోజు పార్లమెంటులో: 9.00 అం. వా: 9.15 విమర్శనలు: 9.20 విరామ సంగీతం: 9.30 ఆంగ్లం: 9.45 అమృతవర్షిణి: 10.30 అం. వా: 10.35 జన గణ మన - సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వయొలిన్: 7.45 సితార్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 సితార్: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు - ఉర్దూ: 12.05 ప్రసార సమాప్తి.

12.30 వి. వలె: 1.00 మహిళాసమాజం: 1.30 అం. వా: 1.40 చిత్రపట్ సే: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.10 ఉ. వా: 2.20 కన్నడ పాటలు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం: 5.50 పద్యపఠనం: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా - ఉర్దూ: (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా: 6.25 ప్రస్తుతాంశం: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 దీక్ష: 7.25 ముఖ్యప్రకటనలు: 7.30 భారత దర్పణం: 7.35 చిత్రసీమ: 7.45 కాలచక్రం - జరుగుతున్న సంఘటనలు - ప్రసంగం: 8.00 వి. వలె: 8.30 ప్రాదేశిక్ సంగీత్: 8.55 ఈరోజు పార్లమెంటులో: 9.00 అం. వా: 9.15 ఉ. వా: 9.30 ఆంగ్లం: 9.50 సితార్: 10.00 ఉర్దూలో కార్యక్రమం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు
శనివారములు మాత్రము
(సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హై.ఎ.వలె: 7.45 సమాప్తి.

41.02 మీ (6120 కిలోసై)

8.00 హై. ఎ. వలె: 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11.45 గానసుధ: 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వలె: 2.10 గానసుధ: 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె: 7.00 తె.వా: 7.15 హై. ఎ. వలె: 9.15 విమర్శనలు: 9.20 విరామసంగీతం: 9.30 హై. ఎ. వలె: 9.50 వయొలిన్: 10.30 హై. ఎ. వలె: 10.35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం: 7.00 తె.వా: (193.5మీటర్లపైగూడా:) 7.15 సంగీతమంజరి: 7.30 సంగీతామృతం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.78 మీ.పైగూడా)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం: 6.00 అం.వా: 6.05 ప్రాంతీయ తెయిదిగళ్, (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానికప్రకటనలు: 6.40 వయొలిన్: 7.00 తె. వా: 7.15 చిత్రగానం: 7.30 ఆంగ్లం: 8.00 ధర్మదీక్ష - నాటిక: 8.30 వాద్యగోష్ఠి: 8.55 ఈ రోజు పార్లమెంటులో: 9.00 అం. వా: 9.15 విమర్శనలు: 9.20 విరామ సంగీతం: 9.30 ఆంగ్లం: 9.45 [illegible]: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

[illegible] 17న జరిగిన [illegible]

జెనివా నిరాయుధీకరణ చర్చ: అమెరికా సామ్రాజ్యవాదులు కలుగజేస్తున్న ప్రతిష్టంభన

జెనివాలో జరుగుతున్న 18 దేశాల నిరాయుధీకరణ సభలో అణ్వాయుధ విస్తరణ వ్యతిరేక ఒప్పందంపై జరుగుతున్న చర్చలలో అమెరికా ప్రతినిధులు తీసుకుంటున్న మొండి వైఖరి కారణంగా, ఆచర్చలు విజయవంతం కాగలసూచనలు కానరావడం లేదు. ఆ సభలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధిని యిటీవల న్యూయేజ్ విలేకరి కలుసుకొని, చర్చల ప్రతిబంధకాలు ఏమిటో తెలియజేయ వలసిందిగా కోరారు. న్యూయేజ్ విలేకరి ప్రశ్నలకు ఆయన క్రింది సమాధానాలు యిచ్చారు.

ప్ర: పద్దెనిమిది దేశాల నిరాయుధీకరణ సంఘం కొంత కాలంగా చర్చలు కొనసాగిస్తున్నా, యింతవరకు నిర్దిష్టమైన ఫలితాలు ఏవీ కలగలేదు. నిరాయుధీకరణ సాధనలో అడ్డుగా నిలిచివున్న ప్రధాన వైరుధ్యాలు ఏమిటని మీరు భావిస్తున్నారు?

స: అణ్వాయుధ విస్తరణ, భూగర్భ అణుపరీక్షల నిషేధం, ఆయుధపోటీని,ప్రత్యేకించి అణ్వాయుధాల పోటీని తగ్గించడం, సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సమస్యల పరిష్కారానికి ఒప్పందాలను రూపొందించడంలో గత సమావేశాల్లో లాగే, ప్రస్తుతం జరుగుతున్న 18 దేశాల నిరాయుధీకరణ సంఘ సమావేశం కూడా అవే సమస్యలను ఎదుర్కొంటూంది.

నిరాయుధీకరణ సంఘం ముందువున్న సమస్యల విషయంలో ఒప్పందానికి రావాలనే వాంఛ అమెరికాకు లేకపోవడమే ప్రధాన అడ్డంకి. అణ్వాయుధ విస్తరణ వ్యతిరేక ఒప్పందం ప్రయత్నంలో, తన సైనిక కూటములకు అణ్వాయుధాలు యివ్వకుండా, అణ్వస్త్ర నిరోధ వ్యాప్తికి క్రియాశీలకంగా కృషిచెయ్యాలని అమెరికా భావించడంలేదు.

ఉత్తర అట్లాంటిక్ కూటమిలో అమెరికా అనుసరిస్తున్న విధానం అణ్వస్త్ర విస్తరణ నిరోధానికి పూర్తి వ్యతిరేకంగా వుంది. ఈ అంశంపైన అమెరికా ప్రవేశపెట్టిన ఒప్పందం ముసాయిదాలో పై విషయం స్పష్టంగానే బయటపడింది. అందుచేత అణ్వాయుధ విస్తరణ నిరోధక ఒప్పందం విషయంలో సోవియట్ యూనియన్ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, యింతవరకు విజయం సాధించలేక పోయాం.

భూగర్భ పరీక్షల విషయంలో అనుమా ప్రాంతాలను పరిశీలించాలని అమెరికా వివరమైన కోర్కెలను తెలియజేసింది. భూగర్భంలోఅణ్వస్త్రపరీక్షలనుజాతీయకంట్రోళ్లను వినియోగించుకుని పరిశీలనజరుపుటకు సోవియట్ యూనియన్ పదేపదే తన సంసిద్ధతను తెలియజేసింది. భూగర్భ అణ్వాయుధ పరీక్షలను ఎంతో దూరంనుండి సులువుగా తెలుసుకోడానికి వీలుగాఅణ్వాస్త్రాలుకల దేశాలవద్ద ఉన్నత తరగతికి చెందిన సాంకేతిక పరికరాలు కూడా వున్నాయి.

సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ

కాని భూగర్భ అణుపరీక్షలు కొనసాగించడానికి అమెరికా కొన్ని సంవత్సరాల విస్తృత కార్యక్రమాన్ని వేసుకోవడంవల్ల యీసమస్య విషయంలో అమెరికా అంత శ్రద్ధ కనబరచడంలేదు. జరుగుతున్న ఘటనలుకూడా అదే విషయాన్ని తెలియజేస్తున్నాయి. అందుచేత యీ విషయంలోకూడా ఏమ్మాత్రం అభివృద్ధి జరగలేదు.

అమెరికా విస్తృత ఆయుధ పోటీని కొనసాగించుతుండడంవల్ల సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ సమస్య విషయంలోకూడా అభివృద్ధిలేదు. ఒక దేశం తన ఆయుధాలను విస్తృతంగా పెంచుకుంటూ, సార్వత్రిక సంపూర్ణనిరాయుధీకరణపై గట్టిగా మాట్లాడం అసంభవం.

నిరాయుధీకరణ సంఘ అజెండాలో యిదే ప్రధానాంశంగాన, యింకా ఆ సమస్యపైన కృషి చేయవలసివుంది. ఐరాస 21 వ సర్వసభ్య సమావేశానికి నిరాయుధీకరణ సంఘం శూన్యహస్తాలతో వెళ్ళకూడదు. ఈ సమస్యలపైన ఒప్పందం కుదుర్చుకోడానికి సోవియట్ యూనియన్ చేయగలిగిన కృషి అంతా చేస్తుంది.

ప్ర: అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందంపైన అమెరికా ప్రవేశపెట్టిన ముసాయిదాకు సోవియట్ యూనియన్ అనేకకొత్త షరతులు చేర్చినట్లు నిరాయుధీకరణ సంఘంలోని అమెరికా ప్రతినిధి ఆరోపించారు. ఆ విషయంపైన మీరు వ్యాఖ్యానం చేస్తారా?

స: అమెరికా ప్రతినిధి ఆరోపణ పూర్తిగా ఊహించుకుని చేసినదే. ఐరాస సర్వసభ్య సంఘ 20 వ సమావేశంలో చర్చించడానికి వీలుగా అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం ముసాయిదాను తయారుచెయ్యాలని 1965 సెప్టెంబరు 24 న సోవియట్ యూనియన్ తెలియజేసింది. కొత్త షరతులు ఏమీలేనందునే నిరాయుధీకరణ సంఘానికి ఆ ముసాయిదా అందచేయబడింది.

సోవియట్ ముసాయిదా ఒప్పందం

అణ్వస్త్ర విస్తరణ నిరోధక సమస్యకు సోవియట్యూనియన్ ముసాయిదా ఒప్పందం సమగ్రమైన పరిష్కారాన్ని సూచించింది. సోవియట్ ముసాయిదా ఒప్పందం ఉత్తర అట్లాంటిక్ కూటమి ఏ వృత్తిని లక్ష్యంగాపెట్టుకున్నట్లు, అణ్వస్త్ర రంగంలో ఉత్తర అట్లాంటిక్ కూటమి కొనసాగించే కొన్ని చర్యలను వ్యతిరేకించడం లేదని అమెరికన్లు దానికి అర్థం చెబుతున్నారు.

అసలు విషయం అది కానేకాదు.అణ్వస్త్ర విస్తరణ నిరోధక సమస్య పరిష్కారాన్నే మేము కాంక్షిస్తున్నాం.

అమెరికా ముసాయిదాలోని "సంప్రతింపులు" "కంట్రోలు" "వీటోహక్కు" వగైరాలకు తెలియజేసిన మా అభ్యంతరాలకు అమెరికా ముఖ్య ప్రతినిధి తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

మా విధానం స్పష్టమే. సంప్రతింపుల స్వభావం ఏమిటి? అణ్వస్త్ర నిరోధక ఒప్పందం పరిధిలో అణ్వస్త్ర ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై సంప్రతింపులు అంగీకరించబడవు.

బహుముఖమైన అట్లాంటిక్ కూటమిని గాని లేక ఉత్తర అట్లాంటిక్ కూటమికి చెందిన ఏ యితర సంయుక్త అణ్వాయుధ బలగాన్నిగానిఏర్పాటు చెయ్యడానికి అమెరికా ముసాయిదా ఒప్పందం అంగీకరిస్తుందా అని కంట్రోలు గురించిన వివరణ విషయంలో మేం అడిగాం. కాని మా ప్రశ్నకు యింత వరకు సమాధానమే యివ్వలేదు. ఎందుచేత? సరిగ్గా అమెరికా ముసాయిదా ఒప్పందంలో అటువంటి కొన్ని అవకాశాలు వున్నాయి. వాటి ఆధారంగా ఉత్తర అట్లాంటిక్ కూటమి బహుముఖ అణ్వస్త్రబలగం ముసుగుక్రింద గాని, తదితర పాశ్చాత్య సంయుక్త సైనిక కూటముల ముసుగుక్రిందగాని స్వేచ్ఛగా అణ్వస్త్రాలను యివ్వడానికి వీలువుంది.

ఒప్పందంలో అటువంటి సందులు వుండడం మాకు యిష్టంలేదు. అందుచేత మా ఒప్పందం ముసాయిదాలో యిలా పేర్కొన్నాం: అణ్వస్త్రాలను ఉపయోగించాలని ఎంతగా వాంఛించినప్పటికీ, అణ్వస్త్రాలులేని ఆ దేశం, యితర అణ్వస్త్ర దేశాలతోపాటు సైనిక కూటములలో సభ్యురాలైనా, కాకపోయినా వాటివద్ద అణ్వస్త్రాలు లేనందువల్ల వాటిని ఉపయోగించలేదు.

వీటో అంతర్యం

అమెరికా ముసాయిదాలో ప్రతిపాదించిన వీటో హక్కులకు కూడా మేం అభ్యంతరం తెలియజేశాం. మా అభిప్రాయంలో అణ్వస్త్ర రహిత దేశాలకు అణ్వస్త్రాలను సరఫరా చేసినప్పుడే వీటో సమస్యతలెత్తుతుంది. అందుచేతనే అణ్వాయుధాల మొత్తం సంఖ్య అలాగే వుంటుందనీ, సభ్యదేశాల మధ్య వాటి సరఫరావిషయంలో సంప్రతింపులు జరుగుతాయనీ, వాటిని ప్రయోగించడం విషయంలో అమెరికాదే వీటో హక్కును ఉంచుకుంటుందనీ అమెరికా ప్రతినిధులు వాదిస్తారు.

అణ్వస్త్ర నిరోధం ఉద్దేశమే అటువంటి పరిస్థితిని వ్యతిరేకిస్తుంది. ఈ అంశంపై అమెరికా పట్టుబడుతోందంటే, దాని అణ్వస్త్ర రహిత మిత్రదేశాలకు అణ్వస్త్రాలను యివ్వాలని అమెరికా ఉద్దేశిస్తున్నట్లు నిర్ధారణ అవుతోంది.

అందుచేత అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందముసాయిదాలోమేము ఏవోకొత్తషరతులు పెడుతున్నట్లు అమెరికా ప్రతినిధి ఆరోపణ చేయడంలో అర్థమేలేదు. అణ్వస్త్ర వ్యాప్తికిగల అన్ని అవకాశాలను అరికట్టే ఒప్పందాన్నిమాత్రమే మేము కోరుతున్నాం.

ప్ర: ప్రస్తుతం హానోయి, హైఫాంగ్లపైన బాంబుదాడులకు పూనుకొని, వియత్నాం ప్రజలపైన అమెరికా యుద్ధాన్ని తీవ్రతరం చేసినందువల్ల, నిరాయుధీకరణ సంఘ సమావేశానికి ఏమైనా అభ్యంతరం ఏర్పడిందా?

స: ప్రపంచ పరిణామాలు నిరాయుధీకరణ సంఘ కృషిపై కొంత ప్రభావం కలుగజేశాయి. వివిధ మార్గాల్లో, అంతర్జాతీయ పరిస్థితుల్లో వస్తున్న మార్పులు, నిరాయుధీకరణ సంఘం ఎదుర్కొంటున్న సమస్యల పరిశీలనలో నిస్సందేహంగా అభ్యంతరం కలగజేస్తాయి.

జూన్ 30న జరిగిననిరాయుధీకరణసంఘ సమావేశంలో అమెరికా కొత్తగా జరిపిన దురాక్రమణ చర్యలను మేము ఖండించాం. ఆ చర్యలు అంతర్జాతీయ పరిస్థితిని తీవ్రతరం చేశాయి. నిరాయుధీకరణ సంఘంలో అభివృద్ధి సాధించడానికి ఉన్న అవకాశాలను, పరిస్థితులను ఆచర్యలుపూర్తిగా పాడుచేశాయి.

అత్యంత ప్రధానమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారం వియత్నాంలో అమెరికా దురాక్రమణను స్వస్తి చెప్పడం, ఐరోపా భద్రతను కాపాడ్డం ప్రపంచంలోని మొత్తం పరిస్థితినే మార్చివేస్తుంది;అందువల్ల ఆయుధపోటీని అరికట్టడం,అణ్వాయుధ విస్తరణనునిరోధించడం వగైరా ప్రపంచప్రజల లక్ష్యాలు నెరవేరడానికి అవకాశాలు కలుగుతాయి.

నిరాయుధీకరణసంఘం కొనసాగించే చర్చలపైన నేను వున్న అంతర్జాతీయ పరిస్థితులు వాటి పూర్తి ప్రభావాన్ని వేస్తాయి. ప్రపంచంలో దురాక్రమణయుద్ధాన్ని కొనసాగిస్తున్న శక్తులు, [illegible] తీవ్రతరం చేస్తున్నందుకు కూడా బాధ్యత వహించాలి; నిరాయుధీకరణ సంఘంలో అభివృద్ధి లేకపోవడానికి కూడా ఆ కక్షలే బాధ్యత వహించాలి.

అయినప్పటికి కూడా, నిరాయుధీకరణ సంఘం అజెండాలోని అంశాలపైన ఒప్పందం కుదుర్చుకోడానికిగల అవకాశాలను పరిశీలించడంలో సోవియట్ యూనియన్ పట్టువిడుపులు లేకుండా కృషి చేస్తోంది.

అణ్వాయుధాలకోసం పశ్చిమజర్మనీ తహతహ

ప్ర: ఉత్తర అట్లాంటిక్ కూటమి అణ్వస్త్రాల విషయంలోపశ్చిమ జర్మనీతో కలిసి నిర్ణయం తీసుకునే హక్కును యివ్వడానికి అమెరికా అంగీకరించినట్లుగానే కనిపిస్తోంది. పశ్చిమ జర్మనీ స్వతంత్రంగా అణ్వాయుధాలను ఉత్పత్తి చెయ్యగలిగిన స్థాయికి వచ్చినట్లు తెలుస్తోంది. అణ్వాయుధ విస్తరణ నిరోధక ఒప్పందం కుదుర్చుకోవడంలో ఎదురౌతున్న వైఫల్యానికి, పై పరిణామాల ప్రభావం ఎంతవరకువుంది,

అమెరికా, పశ్చిమ జర్మనీల సహకారం ప్రధాన అడ్డంకి

స: అణ్వస్త్ర రంగంలో అమెరికా, పశ్చిమ జర్మనీల మధ్యగల సహకారం అత్యంత ప్రధాన సమస్యయైన అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందాన్ని కుదుర్చుకోడంలో ప్రధానమైన అడ్డంకిగా వున్న విషయాన్ని చెప్పాలిసిందే. నిరాయుధీకరణ సంఘం చేస్తున్న కృషిలో అభివృద్ధిని సాధించడానికి అది ప్రధానమైన అడ్డంకి.

ఏ పద్ధతులలోనైనా సరే, అణ్వాయుధాలు సంపాదించాలని పశ్చిమ జర్మనీ చేస్తున్న ప్రయత్నాలు యూరప్ భద్రతకు, అంతర్జాతీయ శాంతికి తీవ్ర ప్రమాదకరం. అనేక సంవత్సరాలుగా అణ్వస్త్రాలను ఉపయోగించే పద్ధతులలో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ శిక్షణ పొందుతోంది. కవాతులు చేస్తోంది. ఏదో ఒక రూపంలో ఉత్తర అట్లాంటిక్ కూటమి సంయుక్త అణుబలగాన్ని నెలకొల్పడానికి పశ్చిమజర్మనీ చిరకాలంగా ఉత్సాహపడుతోంది. అణ్వస్త్రాలను సంపాదించాలనే లక్ష్యమే.

పశ్చిమ జర్మనీకి అణ్వాయుధాలు సంపాదించి పెట్టాలనే ఉద్దేశంతోనే, ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్ పాలకవర్గాలు, తదితరులు అణ్వస్త్ర విస్తరణ వ్యతిరేక ఒప్పందానికి అడ్డు తగులుతున్న విషయం సుస్పష్టం. ఏ ముసుగు క్రింద అయినా ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్ కు అణ్వస్త్రాలు సమకూర్చి పెట్టడం అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందంతో పొసగని విషయం.

ప్ర: అణ్వస్త్ర రహితదేశాల, ప్రత్యేకించి అలీనదేశాల భద్రతకు అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం ఏ విధంగా హామీ యిస్తుంది? ఈ సమస్య మూలమట్టంగా పరిష్కారం అవాలంటే అణ్వస్త్రాలను సంపూర్ణంగా తుడిచి పెట్టాలి.

స: అణ్వస్త్రాలనుసంపూర్ణంగాతుడిచి పెట్టడానికి, అందుకు అనుగుణమైన చర్యలు అమలు జరపడానికి, అణ్వస్త్ర పోటీని తగ్గించడానికి మేము సిద్ధంగా వున్నాం. పైన పేర్కొన్న పాక్షిక చర్యల్లో అణ్వస్త్రవిస్తరణ నిరోధక సమస్యకు, చాలా ప్రముఖ స్థానం వుంది.

ఏరూపంలోను అణ్వస్త్ర వ్యాప్తి జరగకుండా వెంటనే అరికట్టడానికి అనుగుణమైన పరిష్కారమార్గం పట్ల మాకు ప్రత్యేకమైన ఆసక్తి వుంది. అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందంపై సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన ముసాయిదాపై నిరాయుధీకరణ సంఘంలో జరిగిన చర్చలలో, ఏ రూపంలోను అణ్వస్త్ర విస్తరణ నిరోధానికి అనుగుణమైన హామీలులేవని ఏ ఒక్క సభ్యుడు అభ్యంతరం తెలియజేయకపోవడం గమనించదగిన అంశం.

అయినప్పటికీ, అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం ఒక్కటే అసలు చర్య కాదు. అది చెదురుమదురు పర్యవసానాలు: సంపూర్ణ అణ్వస్త్ర నిషేధానికి, నాశనానికి దారితీసే మార్గంలో అది ఒక మజిలీ మాత్రమే. అణ్వస్త్ర రహిత దేశాలు అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందంపై సంతకాలు చేయడంద్వారా, ఆ అస్త్రాల ఉపయోగాన్ని నిషేధిస్తాయి. అందుకు అనుగుణమైన చర్యలనే అణ్వస్త్ర రాజ్యాలు కూడా తీసుకోక తప్పదు.

సోవియట్ యూనియన్ తన ముసాయిదా ఒప్పందంలో అణ్వస్త్ర రహిత దేశాలపై అణ్వాయుధాలను వినియోగించరాదనే అంశాన్ని చేర్చడానికి సిద్ధంగా వుంది. పద్దెనిమిది దేశాల నిరాయుధీకరణ సంఘానికి సోవియట్ ప్రధాని కొసిగిన్ ఒక సందేశం పంపుతూ, ప్రత్యేకంగా పేర్కొన్నారు.

విదేశీ అణ్వస్త్రాలు లేని అణ్వస్త్ర రహిత దేశాలపైన, ఆ దేశ భూభాగాల పైన జలాశయాలపైన, ఆకాశ పరిధిలోను అణ్వాయుధాలను ఉపయోగించరాదని ఒప్పందంలో భాగస్వాములైన అణ్వస్త్ర దేశాలు వైఖరులను మార్చుకోవచ్చు.

ఇతర చర్యలకు నాంది

అంతర్జాతీయ తీవ్రతను తగ్గించడానికి అమలు జరపవలసిన అనేక నిరాయుధీకరణ చర్యలలో అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం నాందిగా మాత్రమే ఉపయోగపడుతుంది.

అన్ని అణ్వస్త్రపరీక్షలను స్వస్తిచెప్పడం, అణ్వస్త్రాల ఉపయోగాన్ని నిషేధించడం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో అణ్వస్త్ర రహిత మండలాలను నెలకొల్పడం, నిరాయుధీకరణకు సంబంధించిన యితర సమస్యలపై ఒప్పందాలు చేసుకోవడం వగైరా వివిధ నిరాయుధీకరణ సమస్యలను దృష్టిలో వుంచుకుని, వాటికి అనుగుణంగానే అణ్వస్త్ర విస్తరణ సమస్య పరిష్కారానికి మేము అన్వయం చెబుతున్నాం.

ఇతరదేశాల భూభాగాలనుండి విదేశీ సైనిక స్థావరాలను రద్దు పరచాలనీ, విదేశీ సైన్యాలను ఉపసంహరించాలనీ కూడా అణ్వస్త్ర విస్తరణ నిరోధ ఒప్పందానికి జత పరచాం. అన్ని అణ్వస్త్ర రహితదేశాల భద్రతకు పై అంశాలు ప్రధానమైన హామీలుగా వుంటాయి.

ఏపరిస్థితుల్లోను, ఏదేశంపైనా అణ్వస్త్రాలను మొట్టమొదటగా తాను ఉపయోగించనని హామీయివ్వడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగావుందని యిదివరకే ప్రకటన చేసింది. ఇతర దేశాలుకూడా ఆ ప్రమాణాన్ని స్వీకరించడానికి ముందుకు వస్తాయా?

ఉపవసించి చచ్చినా దేశానికి లోటురాదట

మైసూరు శాసనసభలో మాజీ మంత్రి శ్రీమంజప్ప ప్రసంగం

బెంగుళూరు, జూలై 23

సరిహద్దు సమస్యవంటి చిన్న చిన్న విషయాలమీద ఉపవాసపు బెదిరింపులకు రాష్ట్రి నాయకత్వం లొంగరాదని నేడు మాజీ మైసూరు మంత్రి శ్రీ కడిదల్ మంజప్ప హెచ్చరించారు

"ఉపవాసంచేసి కొందరు చచ్చిపోయినా మరేం ప్రమాదం లేదు. దేశంలో ఆహార లోపం ఏర్పడదు."- అని ఆయన నేడు మైసూరు శాసనసభలో ప్రసంగించారు.

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు తగవుపై విచారణకు ఏకవ్యక్తి విచారణ సంఘాన్ని నియమిస్తూ మనకంచేత ఏర్పడిన పరిస్థితులను చర్చించవాలని ప్రతిపక్షం తెచ్చిన ప్రతిపాదన నిన్ననూ నేడూకూడా చర్చించబడి, అసంపూర్తంగానే మిగిలి పోయింది.

సరిహద్దు సమస్యల్ని మరలా తవ్వితే దేశం ముక్కలు ముక్కలైపోతుందని శ్రీ మంజప్ప కేంద్ర నాయకులను హెచ్చరిక చేశారు.

ఇదివరకే ముగిసిపోయిన సమస్యను కేంద్రం తవ్వుతూందనీ, దానిదుష్ఫలితాలను వారు అర్థం చేసుకోవడంలేదనీ ఆయన అన్నారు.

ఈ చర్చలో పాల్గొన్న మొదటి కాంగ్రెసు సభ్యుడు శ్రీ మంజప్ప. ఆయన తన ప్రసంగంలో సరిహద్దు సమస్యమీద కమిషను నియమించడంలో కేంద్ర నాయకత్వం తెలివైన పనిచేయలేదని అన్నారు.

"భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల నిర్మాణం వలన ఇప్పటికే చాలనంత నష్టం కలిగింది"

నేడు సమావేశం ముగిసే వేళకు శ్రీ వి. ఆర్. సుభాంకర్ (సం. యు. ఎస్.) ప్రసంగిస్తున్నారు.

"ఈ సమస్య ముగిసిపోలేదు. ఈ సరిహద్దు నుంచి ఇది నెలకొంటూనే వుంది. దీనిని గురించి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చ జరపడమే, నలుగురితో కమిటను నియమించడమే. ఈ తగవును విచారించి, నివేదికను ఇవ్వవలసిందిగా కేంద్ర నాయకత్వం హోం మంత్రి శ్రీ జి.ఎల్. నందాను నియమించడమే ఆ సమస్య సజీవంగానే వున్నదనడానికి నిదర్శనం."

తగాయిదా విచారణకు శ్రీ నందాను నియోగించారన్న మాటలు చాలమందిసభ్యులు కాదన్నారు.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశ తీర్మానంలోకూడ మైసూర్, మహారాష్ట్ర సరిహద్దు తగవు అనేది వున్నట్లు సూచన వున్నదని శ్రీ సుభాంకర్ అన్నారు.

"మాటికి మూడుసార్లు భాషైక్యత కల రాష్ట్రాల్ని విడదీయడం సాధ్యమేకాదు. ప్రతి రాష్ట్రంలోనూ భాషాల్పసంఖ్యాకులు మిగులక తప్పదు. అయితే వారిసంఖ్య సాధ్యమైనంత తక్కువగా వుండేటట్లు చూడాలి. అందుకోసం సరిహద్దు సర్దుబాట్లు అవసరం.

"మార్గాలను సరిగా నిర్ణయించి సరిహద్దు సమస్యలను పరిష్కరించాలి. గ్రామాన్ని యూనిట్గా తీసుకోవాలి, భాషాల్పసంఖ్యాకత్వం ప్రాదేశిక సంబంధం ప్రజాభిప్రాయం తీసుకోవాలి."

చాలమంది సభ్యులు ఆయన వుపన్యాసానికి అడ్డుతగిలి మహారాష్ట్ర సుబాను సరిహద్దు నిర్ణయంలో గ్రామాన్ని యూనిట్గా తీసుకోవాలనేఅంశానికి మహారాష్ట్రం [illegible] అభ్యంతరం తెలియజేస్తున్నదన్నారు.

తనకు దానితో ప్రసక్తిలేదని సుభాంకర్ సమాధానమిచ్చారు.

"రాష్ట్ర పునర్విభజన సంఘం ఎన్నో తప్పులు చేసింది. వాటిని సరిచేసేందుకు భారతప్రభుత్వం ప్రయత్నించింది." అన్నారు.

శాంతి సాధన ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రపంచ శాంతి సమితి గమ్యాలు, సిద్ధాంతాలు, లక్షణాలు, స్వభావం గురించి ఏడాదిపాటుగా జరుగుతున్న చర్చలు గత మాసం జెనీవాతో ముగిశాయి. ఆ జెనీవా సమావేశం సమితి సమావేశాలన్నింటిలోకి ముఖ్యమైనది. అది అత్యధిక సంఖ్య వోట్లతో పై చర్చల ఫలితాలను క్రోడీకరిస్తున్న, సవివరమైన తీర్మానాన్ని ఒక దానిని ఆమోదించింది.

ఈచర్చ అంతా దేన్ని గురించి? దాని అవసరం ఏం వచ్చింది? ఆ చర్చల పర్యవసానం ఏమిటి?

సంక్షోభం అన్నది వట్టి బూకరింపు

శాంతి వుద్యమాన్ని వ్యతిరేకించే పత్రికలు, ముఖ్యంగా అమెరికన్ పత్రికలు శాంతి వుద్యమంలో వచ్చిన ఆంతరిక సంక్షోభం ఫలితంగా ఏవో చర్చలు జరుగుతున్నట్లు, వానిలో వైరుధ్యాలూ, తీవ్ర వైషమ్యాలూ ఏర్పడి వుద్యమాన్ని ధ్వంసం చేస్తున్నటూ దానిని ఏ పనికీ పనికిరాకుండా చేస్తున్నట్లు వ్రాశాయి.

అంత కర్తృత్వంలేని పత్రికలు ఆ చర్చలన్నీ శాంతి సంఘ కార్యకర్తలకు సంబంధించినవి మాత్రమే అన్నట్లు,ఎవరో కొందరు వ్యక్తుల స్వంత వ్యవహారం అయినట్లూ వ్రాశాయి.

అయితే నిజం మాత్రం దానికి పూర్తిగా భిన్నం. వుద్యమంలో బలహీనత ఏర్పడడం వల్లనో, సంక్షోభం వల్లనో, చీలిక రావడం వల్లనో ఈ చర్చలు రాలేదు. పైపెచ్చు వుద్యమం పెరగడం వల్ల దాని శక్తి, బాధ్యతలూ పెరగడం వల్ల ఆ చర్చలు జరగవలసి వచ్చింది. అంతా ఆ చర్చలు కూడా కార్యకర్తలకు సంబంధించినవి మాత్రమే కాదు. మానవ జాతి మొత్తానికే సంబంధించి జరిగాయి అవి.

శాంతి ప్రతిఒక్కరి సమస్యను. ప్రతి ఒక్కరూ తమకిష్టం వచ్చిన రీతిలో ఈ చర్చలలో పాల్గొనేందుకు వీలుగా ఏర్పాట్లు జరగాలనే భావన ఈ చర్చలకు ప్రాతిపదిక.

చర్చలకు కారణాలు

గత మార్చినెలలో బుడాపెస్టులో ప్రపంచంలోని వివిధదేశాల శాంతి కమిటీల ప్రతినిధుల సమావేశం జరిగింది. అందులో నిర్మాణానికి సంబంధించిన సమస్యలమీద ప్రారంభ నివేదిక ఇవ్వబడింది. నేటి పరిస్థితులలో కనిపించే రెండు ముఖ్య యదార్థ విషయాలు కారణంగా చర్చల కెంతో ప్రాముఖ్యం వున్నదని ఆ నివేదికలో చెప్పబడింది.

మొదటిది - అంతర్జాతీయ పరిస్థితి చాలా తీవ్రరూపం ధరించింది. అమెరికను సామ్రాజ్యవాదమూ, ఇతర సామ్రాజ్యవాద రాజ్యాలూ ప్రపంచంలో నలుమూలల్లో ముఖ్యంగా ప్రత్యేకంగా వియత్నాములో అనుసరించుచున్న దురాక్రమణ విధానాల ఫలితం.

రెండోది,శాంతి శక్తులు, శాంతి కోసం పనిచేస్తున్న సంస్థలు,శాంతి,నిరాయుధీకరణ, జాతీయ స్వాతంత్ర్యాలకై కృషిచేసే నూతన సంస్థలు అతి వేగంగా వృద్ధి పొందాయి.

సామ్రాజ్యవాదం, యుద్ధం తీవ్రతరం చేసిన ఎదురు దాడిని మరింత శక్తివంతంగా పెద్ద యెత్తున తిప్పికొట్టడానికి వీలుగా శాంతి ఉద్యమాన్ని సజీవవంతం చెయ్యడానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని [illegible] విజ్ఞప్తి చేస్తున్నాయి. ఆ లక్ష్యం మేరకు వివిధ శాంతి శక్తులకు సంస్థలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికి, సమన్వయ పరచడానికి, ఐక్యపరచడానికి చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా యుద్ధ విస్తరణను, యుద్ధ ప్రయత్నాల విస్తరణను తిప్పికొట్టడానికి శాంతి చర్యలను విస్తృతం చెయ్యాలి.

విస్తృతమైన ఈ లక్ష్యంతోనే ప్రపంచ శాంతి సంఘం సుమారు వందదేశాల శాంతి సంఘాల నిర్మాణంపైన చర్చలు జరిపింది. ఏ అంతర్జాతీయ ప్రజా ఉద్యమ చరిత్రలోను బహుశా యింత విస్తృత ప్రాతిపదికపైన తీవ్రమైన చర్చలు జరగలేదు.

ఉద్యమ లక్ష్యాలు

శాంతి ఉద్యమ ప్రాథమిక ఉద్దేశాలను, వాటి స్వభావాన్ని, లక్ష్యాలను, నిబంధనలను పునః పరిశీలన జరిపి, పునరుద్ఘాటించడం ఆ చర్చలలోని ఆసక్తికరమైన అంశం.

శాంతి ఉద్యమ ప్రాతిపదిక మహాసభలో శ్రీ శ్రీ ప్రొఫెసర్ ఫెడరిక్ జూలియట్ క్యూరీ యీ విధంగా చెప్పారు:

"యుద్ధానికి వ్యతిరేకంగా ఏ ఒకదేశమూ, ఏ ఒక వ్యక్తి రక్షణ కల్పించుకోలేరు, అన్ని దేశాల ప్రజల సమిష్టి కార్యాచరణ మాత్రమే ఆటి లక్ష్యాన్ని సాధ్యం చేస్తుంది."

శాంతి సాధనకు సమిష్టి కార్యాచరణను ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుందనే అవగాహనే ప్రపంచశాంతి సంఘం స్థాపించబడినప్పటి నుండీ మార్గదర్శకంగా వుంటోంది.

శాంతి ఉద్యమ చర్చలలో ఉద్యమ లక్ష్యాలను గురించి ప్రపంచ శాంతి సంఘం యీ క్రింది మాటలలో చెప్పింది.

"అణ్వస్త్రాలతో సహా సార్వత్రిక నిరాయుధీకరణ ద్వారా ప్రపంచ శాంతికి అన్ని దేశాల స్వాతంత్ర్యానికి హామీయిచ్చి సాధించడం ఉద్యమప్రాథమికలక్ష్యం.విభిన్న సాంఘిక వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి, ఒక దేశ స్వాతంత్ర్యాన్ని హరించడానికి జరిగే [illegible] నిరోధించడానికి అట్టి ఘటన జరగకుండా ముందుగానే తగు చర్య తీసుకోవడానికి, నిర్బంధాన్ని అంతం చెయ్యడానికి చర్యలను త్వరిత పరచడానికి. ఒక దేశం సంపూర్ణ సర్వ, తంత్ర స్వతంత్ర ప్రతి పత్తిని సాధించడానికి శక్తి ప్రోత్సాహం కలుగ చెయ్యడానికి, వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలను తొలగించడానికి, నిరాయుధీకరణ సంప్రతింపులు, ఒప్పందాలు, పాక్షిక ఒప్పందాలలోనైనా కుదుర్చుకోడానికి అవసరమైన చర్యలను తీసుకోడం ప్రతి దేశ శాంతి సంఘంయొక్క, ప్రపంచ శాంతి సంఘం యొక్క లక్ష్యంగా వుండాలి."

ఆ సంఘం యింకా యిలా తెలియ చేసింది:

"ప్రతి జాతీయ శాంతిసంఘంతనసభ్యులను ఏర్పరచుకోవడంలో శాంతి, జాతీయ స్వాతంత్ర్యం, సార్వత్రిక నిరాయుధీకరణ శాంతియుత సహజీవనాలను మొత్తంగా సమన్వయ పరచుకుంటూ,వాటిని మార్గదర్శకంగా ఉంచుకోవాలి."

ఉద్యమ నియమాలు

జెనీవాలో గత మాసంలో జరిగిన మహాసభ శాంతి ఉద్యమ నియమాలపై రూపొందించిన తీర్మానంలో ప్రాతిపదిక మహాసభ రూపొందించిన నియమాలనే స్పష్టంగా పునరుద్ఘాటించింది. వాటికి కట్టుబడి వుండడం వలనే ఉద్యమాన్ని విస్తృతపరచడం, ఫలవంతం చేయడం కొనసాగింది. ఆ నియమాలు యివి:

1. ప్రజలను సామూహికంగా నాశనం చేసే అన్ని ఆయుధాలను నిషేధించడం, ఆయుధ పోటీని అంతం చెయ్యడం, విదేశీ సైనిక స్థావరాలను రద్దు చేయ్యడం, అజమాయిషీ క్రింద సార్వత్రిక నిరాయుధీకరణను అమలు జరపడం.
2. వలస విధానాన్ని, జాతివివక్షను అన్ని రూపాల్లోను తొలగించడం.
3. వివిధ దేశాల ప్రజల సర్వతంత్ర సాతంత్ర్యప్రతిపత్తి హక్కులను,స్వతంత్రం పొందడానికి గల హక్కులను గౌరవించడం శాంతిస్థాపనకు అవసరం.

శ్రీ రమేశ్ చంద్ర
ప్రపంచ శాంతిసంఘం
ప్రధాన కార్యదర్శి

4. వివిధ దేశాల భౌగోళిక సమగ్రతను గౌరవించడం.
5. వివిధ దేశాల అంతరంగిక వ్యవహారాల్లో కలగ జేసుకోకుండా వుండడం.
6. మైత్రి, పరస్పర గౌరవం ప్రాతిపదికపైన పరస్పరం లాభకరమైన వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పు కోవడం.
7. విభిన్న సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం.
8. దేశాంమధ్యగల వివాదాల పరిష్కారానికి బలప్రయోగంచేసే విధానానికి బదులు సంప్రతింపుల విధానాన్ని చేపట్టడం.

ఉద్యమ ప్రణాళికపైన జరిగిన చర్చలు ఎంతో ఆసక్తికరంగా వున్నాయి. చర్చల వివరాల్లో వెలువడిన సభ్యుల అభిప్రాయాలు ఉద్యమ ప్రత్యేక స్వభావాన్ని నొక్కి చెబుతున్నాయి.

సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంలో అత్యంత ప్రధానమైన అంశం ఉద్యమ నిర్వచనంలో ప్రపంచ ప్రజల ప్రజా స్వామిక ఉద్యమం" "ప్రజాకార్యాచరణ ఉద్యమం" అని వ్యక్తం [illegible].

అది విస్తృతమైన ఉద్యమం. ఆ ఉద్యమంలో భాగస్వాములుగావున్న యితరులందరితోను సమాన ప్రాతిపదికపైన, ఎటి వివక్షతలేకుండా మినహాయింపులులేకుండా ఆ ఉద్యమ ఆశయాలను, దాని లక్ష్యాలను అంగీకరించే ప్రతివారూ అందులో భాగస్వాములు కావచ్చును.

నిర్మాణంపైన అంగీకరించబడిన తీర్మానంలో ఈ క్రింది విధంగా స్పష్టీకరించబడింది.

"శాంతి, స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం వహిస్తున్న ప్రతి వ్యక్తికి, ప్రతి జాతీయ, ప్రాంతీయ ప్రజలకు, ప్రతి జాతీయ అంతర్జాతీయ సంస్థలకు, మా ఉద్యమంలో స్థానం వుంది: అటువంటి వారు అన్ని శాంతి సమస్యలపైన స్వేచ్ఛగాను, మినహాయింపులు లేకుండాను తమ దృక్పథాన్ని తెలియ చేయవచ్చు.

అన్ని యితర శాంతి సంస్థలతోను, శక్తులతోను సహకారం విషయం ప్రధానంగా నొక్కి చెప్పబడింది. శాంతి కార్యాచరణలో ఏ శాంతి సంస్థకు గుత్తాధికారం లేదనే ప్రధాన అవగాహనపై ఆధారపడి, అన్ని శాంతి సంస్థలు, సమానమైన, సమిష్టి కార్యాచరణలో పాల్గొన వలసిందిగా ప్రపంచ శాంతి సంస్థ ఆహ్వానిస్తోంది. శాంతికొరకు జరిపే సమిష్టి కార్యాచరణలో అన్ని విధాలైన ధోరణులను ప్రోత్సహిస్తుంది. బలపరుస్తుంది.

నాయకత్వ సంస్థల విస్తరణ

ఉద్యమ ఆశయాలను, లక్షణాలను, రూపొందించిన తర్వాత, నాయకత్వ సంస్థల ప్రపంచశాంతి సంఘం, అధ్యక్ష కమిటీ, కార్యదర్శి వర్గం.. పాత్రను గురించి నిర్మాణ తీర్మానం నిర్వచించింది.

శాంతి ఉద్యమంలోని నూతన ప్రపంచ వ్యాపిత స్వభావాన్ని పూర్తిగా ప్రతిబింబించేటట్లు నాయకత్వ సంస్థలను విస్తరింప చెయ్యడానికి నిర్మాణంలో చేసిన మార్పులు ముఖ్యంగా ఉద్దేశించబడ్డాయి. పై మార్పుల ఫలితంగా నూతన ప్రాంతాలకు, దేశాలకు వాటి బలాన్ని ఆధారం చేసుకొని నాయకత్వ సంస్థలలో ప్రాతినిధ్యం కల్పించబడింది.

కాని యీ విస్తరణ భౌగోళికమైనది మాత్రమే కాదు. రాజకీయమైనది కూడా. నూతన నాయకత్వ సంస్థలు ఉద్యమంలోని రాజకీయ సంపత్తి విస్తృతమైన, పూర్తియైన ప్రాతినిధ్యం యివ్వబడింది

మరొక ప్రధానమైన మార్పు కార్యదర్శి వర్గం మరింత ఎక్కువగా రాజకీయ పాత్ర నిర్వహించడానికి వీలుగా విస్తృతం చేయబడింది.

నిర్మాణయంత్రాంగం త్వరత్వరగా చొరవ తీసుకోడానికి, వెంట వెంటనే ఇతర శాంతి శక్తులతో సహకరించి సమిష్టి కార్యాచరణకు పూనుకోడానికి వీలుగా, ప్రధాన కార్యదర్శి పదవిని సృష్టించి, అధ్యక్ష కమిటీ నుండి ఒక సభ్యుణ్ణి ఆ స్థానానికి ఎన్నుకోడానికి నిర్ణయం తీసుకోబడింది.

ఎవరు ఎలా ఎందుకు వ్యవహరించారు?

మహాసభలో నిర్మాణంపై జరిగిన చర్చలలో వెల్లడైన అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయానికి అనుగుణంగా రూపొందించిన తీర్మానాన్ని అత్యధికసంఖ్యాకులు బలపరచగా, కొద్ది దేశాలకు చెందిన సంఘాలు మాత్రం వ్యతిరేకత తెలియజేశాయి. వారిలో చైనా శాంతి సంఘం (అల్బేనియన్ల సహకారంతో) మాత్రమే తీర్మానాన్ని మొత్తంగా వ్యతిరేకించింది. వారికి ప్రాథమికఆశయాలే "ద్రోహకరం"గా వున్నాయి. శాంతియుత సహజీవనం, నిరాయుధీకరణ, సంప్రతింపులపైన సుప్రసిద్ధమైన వాటి తప్పుడువ్యాఖ్యానాలనే వారు తిరిగి వల్లించారు. ప్రతి చర్య అమెరికా సామ్రాజ్య వాదులు, సోవియట్ "రివిజనిస్టులు" కలిసి చేస్తున్న "కుట్ర" అని వారు వాదించారు. మహాసభలోని అత్యధిక సంఖ్యాక ప్రతినిధులు, చైనా ప్రతినిధులు తిరిగి తిరిగి చేస్తూ వచ్చిన నిందా పూరితమైన దాడులకు పూర్తిగా విసిగిపోయారు. ఫలితంగా ఎప్పుడూ జరగనంతగా చైనావారు వేరు పడిపోయారు.

నిర్మాణ తీర్మానాన్ని చైనా, అల్బేనియా ప్రతినిధులు ఒంటరిగా వ్యతిరేకించగా బహు కొద్దిమంది ప్రతినిధులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చెయ్యడంమానివేశారు. వీరిలో ఎక్కువమంది తీర్మానంలోని ఒకటి, రెండు భాగాలపైన మాత్రమే విభేదించారు. కాని మొత్తం తీర్మానంతోగాని, తీర్మాన భావంతోగాని వారు విభేదించనే లేదు.

నూతన అధ్యక్ష కమిటీలో 45 మంది సభ్యులు వున్నారు. గతంలో కంటె 17మంది సభ్యులు అధికం. వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్,దక్షిణవియత్నాం జాతీయ విముక్తిసంఘ, దక్షిణాఫ్రికాజాతీయకాంగ్రెసు, పోర్చుగీసు వలసల విముక్తి ఉద్యమాలు, కొరియా, అల్జీరియా, క్యూబా, సిరియా, మెడగాస్కర్, సిలన్, చిలీ ప్రతినిధులు నూతన అధ్యక్ష కమిటీలో వున్నారు, అవిధంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు 45 లోను 23 స్థానాలు యివ్వబడ్డాయి.

పశ్చిమ జర్మనీ నుండి క్రిస్టియన్ శాంతి ఉద్యమానికి చెందిన ప్రధాన ప్రతినిధిని, అమెరికా నుండి ఒక కొత్తసభ్యుని చేర్చుకోవడంద్వారా, రాజకీయ విస్తరణ పద్ధతికూడా ప్రారంభించబడింది.

కార్యదర్శివర్గ సభ్యులనుకూడా 15మందికి పెంచడం జరిగింది. ఆఫ్రికానుండి యిద్దరు, లాటిన్ అమెరికా నుండి యిద్దరు, అమెరికా నుండి ఒకరు, ఇరాక్ నుండి ఒకరు నూతన కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.

ప్రపంచ శాంతి సంఘం నూతన దశలో ప్రవేశించింది. గతంలో ఎప్పటికంటె శాంతికోసం అత్యంత ప్రముఖమైన పాత్రను శాంతిసంఘం నిర్వహించ గలుగుతుంది. నాయకత్వ సంస్థలకు అధిక సంఖ్యాక ప్రాతినిధ్య స్వభావం కలగడంవల్ల సుదీర్ఘమైన చర్చలు కొనసాగించడానికి, శాంతి ఉద్యమ లక్ష్యాలను, లక్షణాలను మరింత స్పష్టంగా అవగాహన చేసుకోడానికి వీలవుతుంది. గత మాసంలో ఆ మహాసభ జెనీవాలో జరిగింది.

మాస్కోలో భారత వాణిజ్య కేంద్రం

గత పదేళ్ళలోనూ భారత, సోవియట్ దేశాల మధ్య జరిగే వాణిజ్యం బాగా అభివృద్ధి చెందింది. 1955 లో జరిగిన భారత - సోవియట్ వాణిజ్యపు ఒడంబడిక ప్రకారం భారతదేశం రష్యాకు చేసిన ఎగుమతులు, రష్యానుంచి చేసుకునే దిగుమతులు 5 కోట్ల రూపాయల విలువ కలవిగా మాత్రమే వున్నాయి. 1968-70 సంవత్సరాల మధ్య కాలంలో ఈ రెండు దేశాల మధ్య జరిగే వ్యాపారం 1964 లో వున్నదానికి రెట్టింపు అవుతుంది. సోవియట్ యూనియన్ తో వ్యాపారం చేసే సోషలిస్టేతర దేశాలలో భారతదేశం మూడవ స్థానాన్ని ఆక్రమిస్తోంది. 1952 లో అది ఆరవ స్థానంలో వుండేది.

శ్రీ దర్శన సింగ్

ఈ రెండు దేశాల మధ్యజరిగే వాణిజ్యం స్వభావంలోకూడ చాలా మార్పులు వచ్చాయి. 1955 లో భారతీయ పారిశ్రామిక సరకులేవీ సోవియట్ యూనియన్కు ఎగుమతి కాలేదు. కాని 1965 లో చూస్తే భారతదేశం, సోవియట్ యూనియన్కు ఎగుమతి చేసినవాటిలో 30 శాతం పారిశ్రామిక సరకులే. ఇటీవల జరిగిన భారత - సోవియట్ వాణిజ్య ఒడంబడిక ప్రకారం సోవియట్ యూనియన్, భారతీయ పారిశ్రామిక సరకులను యింకా ఎక్కువగా కొంటుంది. సోవియట్ యూనియన్కు భారతదేశం చేసే మొత్తం ఎగుమతులలో అవి 40 శాతం వుంటాయి. వాటికి బదులుగా సోవియట్ యూనియన్ భారతదేశానికి నాన్-ఫెర్రస్ లోహాలు, గంధకం, అమోనియం, సల్ఫేటు మొదలైన ముడి సరకులను ఎక్కువగా సరఫరా చేస్తుంది. భారత దేశానికి కావలసిన పెట్రోలియం సరకులను కూడా సోవియట్ యూనియన్ సరఫరా చేస్తుంది.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్వహించే పాత్ర

భారత ప్రభుత్వం నెలకొల్పిన స్టేట్

(మిగతా 3 వ పేజీలో)

ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి వామపక్షాల ఐక్య వ్యూహం

ఢిల్లీలో వివిధ పక్షాల మధ్య జరిగిన చర్చలలో స్థూలంగా ఏకాభిప్రాయం

ముగ్గురి నాయకులతో ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 24

వచ్చే ఎన్నికలలో పాలక పక్షమైన కాంగ్రెసును ఓడించడానికి అనుసరించవలసిన వ్యూహం గురించి వామపక్షాల నాయకులు నేడిక్కడ రెండు గంటలపాటు చర్చించారు. ఈ విషయంలో ఒక తీర్మానాన్ని రూపొందించడానికి శ్రీయుతులు నంబూద్రిపాద్, మధులిమాయే, డాక్టరు జి. అధికారీతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు.

నేటి సమావేశంలో జరిగిన చర్చలను ఆధారం చేసుకొని ఈ ఉపసంఘం ఒక తీర్మానాన్ని రూపొందిస్తుంది. తిరిగి జూలై 26 వ తేదీన జరిగే వామపక్ష నాయకుల సమావేశంలో ఆ తీర్మానాన్ని ఆమోదిస్తారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఏర్పడిన పరిస్థితిని, ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె పరిస్థితిని నేటి సమావేశంలో చర్చించారు.

ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం విషయంలో వామపక్షాల మధ్య గల విభేదాలు, ముఖ్యంగా పొత్తులు, అవగాహనలకు సంబంధించినంతవరకు, చాలా తగ్గిపోయాయని తెలుస్తున్నది.

